AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 151 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 10-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రమంత్రి గ్రీన్ సిగ్నల్..
యూరియా అధిక వాడకంపై ఆందోళన



పవన్ ను కలిసిన
ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడు

## ఆమెకు ఏమైనా జరిగి ఉంటే ఎవరు బాధ్యత వహించేవారు?




- మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి
- దాడిపై నిన్న నే ఫిర్యాదు చేశాం.. ఎఫ్ఐఆర్ కూడా కట్టలేదు'
- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, ఎంపీ వేమిరెడ్డిపై హత్యాయత్నం కేసు పెట్టాలన్న అనిల్
- తనను కూడా జైలుకు పంపాలని చూస్తున్నారని వ్యాఖ్య

రూ.1500 కోట్లతో సత్వా గ్రూపు మిక్స్ డ్ డెవలప్‌మెంట్ క్యాంపస్

10 వేల ఉద్యోగాలతో ఏఎన్ఎస్ఆర్ జీసీసీ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు

లోకేశ్ ఒక్కరోజు పర్యటనతో 35 వేల ఉద్యోగాల కల్పన

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ బెంగళూరులో జరిపిన పర్యటన భారీ విజయాన్ని సాధించింది.

ఆయన పర్యటన ఫలితంగా విశాఖపట్నానికి రెండు భారీ ప్రాజెక్టులు రానున్నాయి.

ఈ ఒప్పందాల ద్వారా నగరంలో ఏకంగా 35 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

మంత్రి నారా లోకేశ్ బెంగళూరులో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూపు ప్రతినిధులతో చర్చలు జరిపారు.

ఇది జగన్‌జంగిల్ రాజ్ కాదు

## మహిళల జోలికి వస్తే

# ఊరుకునేది లేదు

**ఏఎన్ఎస్ఆర్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం**

**ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 25 వేల ఉద్యోగాలు లభిస్తాయి**

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ బెంగళూరులో జరిపిన మిగతా 2లో



## రాజకీయంగా ఎదుర్కోలేకే ఇలా తప్పుడు మార్గంలో వ్యవహరిస్తున్నారు



- కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.
- తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నల్లపరెడ్డిపై తగిన చర్యలు తీసుకోవాలంటూ నెల్లూరు ఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మిగతా 2లో

## నోబెల్ పురస్కారానికి ట్రంప్‌ను నామినేట్ చేసిన ఇజ్రాయెల్ ప్రధాని

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి పురస్కారం అందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి పురస్కారం అందుకునే మిగతా 2లో

## ప్రపంచానికి చక్రవర్తి అవసరం లేదు

అమెరికా విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించే బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనంగా 10 శాతం సుంకం విధిస్తానంటూ ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే.



అమెరికా విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించే బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనంగా 10 శాతం సుంకం విధిస్తానంటూ ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ బెదిరింపులపై తాజాగా బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డిసిల్వా స్పందిస్తూ.. మిగతా 2లో

## భారత నర్సు క్షమాభిక్ష తిరస్కరణ.. జూలై 16న ఉరికి ఏర్పాట్లు..!

యెమెన్ దేశస్థుడి హత్య కేసులో ఉరి శిక్ష ఖరారైన భారతీయ నర్సు నిమిష ప్రియ కు ఊరట లభించలేదు.



యెమెన్ దేశస్థుడి హత్య కేసులో ఉరి శిక్ష ఖరారైన భారతీయ నర్సు నిమిష ప్రియ కు ఊరట లభించలేదు. ఇన్నిరోజులు తన వద్ద పెండింగ్‌లో ఉన్న ఆమె క్షమాభిక్ష పిటిషన్‌కు దేశ అధ్యక్షుడు ఆమోదం తెలిపారు. దాంతో, మిగతా 2లో

## శ్రమ ఫలించింది




⌘2024 లో జూబ్లీ బస్ స్టేషన్ నుండి శామీర్ పేట వరకు ఎలివేటెడ్ కారిడార్ కి కావలసిన రక్షణ శాఖ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించిందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు

⌘అందుకు బదులుగా వచ్చిన 303 కోట్ల రూపాయలను రక్షణ శాఖ కన్సాలిడేటెడ్ ఫండ్ కి జమ చేయాలని అప్పట్లో నిర్ణయించినట్లు తెలిపారు.

⌘కంటోన్మెంట్ బోర్డుకే రూ.303 కోట్ల డబ్బు జమచేయాలని బోర్డు తీర్మానం చేసి లేఖ రాసిందని, నాతోపాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా లెటర్స్ రాసినట్లు గుర్తు చేశారు.

యూరియా సరఫరాపై కేంద్రమంత్రి నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినతి

జూలై కోటా ఇప్పటివరకు 29 వేల టన్నులే సరఫరా అయ్యింది

పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని వినతి

జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో పీయూష్ గోయల్ తో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమై తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి పలు కీలక ప్రాజెక్టుల విషయంపై చర్చించారు.

జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు కార్యక్రమం కింద ఆమోదించిన 596.61 కోట్లను సత్వరం విడుదల చేయాలని కోరారు.

జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్, ఇతర వసతుల కల్పనకు ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## దేశీయంగా ఉత్పత్తి అయిన

# యూరియా కోటా పెంచాలి

**యూరియా సకాలంలో సరఫరా కాకపోవడంతో ఇబ్బందులు**

**కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తోనూ భేటీ**

**యూరియా కోటాను తెలంగాణకు పెంచాలి**

**ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయండి**

జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో పీయూష్ గోయల్ తో మిగతా 2లో



## కాంగ్రెస్ ఉద్దేశపూర్వకంగా పాలమూరునుం పక్కన పెట్టింది



- కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ నీళ్ల విడుదల సందర్భంగా కాంగ్రెస్ నేతల ఆరోపణలను బీఆర్ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఖండించారు.
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలపై నిరంజన్ రెడ్డి పలు హాట్ కామెంట్స్ చేశారు.
- కృష్ణా నదిలో ప్రవాహం మొదలై 40 రోజులు గడుస్తున్నా కేఎల్ఐ మోటార్లు ఎందుకు ఆన్ చేయలేదని ప్రశ్నించారు.

కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ నీళ్ల విడుదల సందర్భంగా కాంగ్రెస్ నేతల ఆరోపణలను బీఆర్ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఖండించారు. మీడియా సమావేశంలో మిగతా 2లో

# 11 సీట్లు వచ్చినప్పటికీ వైసీపీ నేతలకు సిగ్గు రాలేదు

**మహిళలు రాజకీయాల్లోకి రావాలంటే భయపడుతున్నారు"**

గతంలో ప్రసన్నకుమార్ రెడ్డి నాపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు: అనిత

టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్నకుమార్ వ్యాఖ్యల దుమారం

గతంలో తనపైనా ప్రసన్నకుమార్ అనుచిత వ్యాఖ్యలు చేశారని వెల్లడి



వైసిపి పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ ను సస్పెండ్ చేయాలని... డిమాండ్ చేశారు ఏపీ హోం మంత్రి అనిత ఏపీలో ప్రస్తుతం ప్రసన్న కుమార్ మిగతా 2లో

## నేను పార్ట్ టైమ్ యాక్టర్.. ఫుల్ టైమ్ పొలిటీషియన్



కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

తాను పార్ట్ టైమ్ యాక్టర్, ఫుల్ టైమ్ పొలిటీషియన్ అని చెప్పారు.

కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను పార్ట్ టైమ్ యాక్టర్, ఫుల్ టైమ్ పొలిటీషియన్ అని చెప్పారు. స్మృతి ఇరానీ ప్రస్తుతం క్యోంకి సాస్ భీ కభీ బహు థీ సీరియల్ సీక్వెల్‌తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ సందర్భంగా మిగతా 2లో

## ఎక్కడికక్కడ వైఎస్సార్‌సీపీ శ్రేణులకు

# నోటీసులు ఇస్తున్నారు.

**జిల్లాలో పెద్ద ఎత్తున మామిడి రైతులు నష్టపోయారు**

రైతులకు వైఎస్సార్‌సీపీ శిక్షణ ఇస్తోందని ఎలా మాట్లాడతారు?

వైఎస్ జగన్‌ను కలిసేందుకు వస్తే రౌడీషీట్లు పెడతామని బెదిరిస్తున్నారు

రైతులు వచ్చే వాహనాలకు పెట్రోల్ పోయవద్దని బంక్ నిర్వహకులకు హెచ్చరికలు

లారీల్లో రైతులు మామిడి కాయలు తీసుకురాకూడదని ఆంక్షలు

జిల్లా లోనివైఎస్సార్‌సీపీ నాయకులకు ముందస్తు నోటీసులు, అరెస్ట్‌లు



చిత్తూరు ఎస్పీ వ్యాఖ్యలపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటనకు అనుమతి ఇచ్చినట్టుగా ఇచ్చి విపరీతమైన ఆంక్షలు విధిస్తూ నోటీసులు మిగతా 2లో

అఖండ భూమి

గురువారం 10-07-2025

# జగ్గంపేట సొసైటీ ఛైర్మన్ గా బుర్రి సత్యనారాయణ

**నూతన కమిటీల ఆధ్వర్యంలోసొసైటీలు అభివృద్ధి చెందాలిఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**





**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 9 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట సొసైటీ ఛైర్మన్ గా బుర్రి సత్యనారాయణ (సత్తిబాబు) నియమితులయ్యారు. జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేటశాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్న బుర్రి సత్తిబాబు. జగ్గంపేట సొసైటీ త్రిసభ్య కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన నండ్ల చిరంజీవి, పాలిశెట్టి సతీష్(జనసేన)ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీల ఆధ్వర్యంలో సొసైటీలు మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. బుర్రి సత్తిబాబు మాట్లాడుతూ జగ్గంపేట సొసైటీ ఛైర్మన్ గా అవకాశం కల్పించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నియోజవర్గంలో అతిపెద్ద సొసైటీ జగ్గంపేట సొసైటీ అని ఈ సొసైటీ వారి సహకారంతో మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైతులకు సొసైటీ ద్వారా లభించే రాయితీలు అందిస్తూ వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. సొసైటీ ఛైర్మన్ గా నియమితులైన బుర్రి సత్తిబాబు కి పలువురు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ అడపా భరత్ కుమార్, మారిశెట్టి భద్రం, దేవరపల్లి మూర్తి, పైడిపాల సూరిబాబు, బస్వా చినబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, వేములకొండ జోగారావు, గుమ్మల అనంతలక్ష్మి, కానవరెడ్డి రామకృష్ణ, తిరుమలరాజు మురళి రాజు, కె కృష్ణంరాజు, కలిదిండి రాజశేఖర్, కాపవరపు ప్రకాశం, పడాల రాంబాబు, బండారు చిన్నయ్య, కంచి కృష్ణార్జున, పదిలం రాంబాబు, పెందుర్తి ఆసియా తదితరులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని



వేపాడలో జాతీయ సమ్మె ర్యాలీ.

**వేపాడ జూలై 9 (అఖండ భూమి న్యూస్):** సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడి కార్యకర్తలు ఆయా ఆశా వర్కర్లు తమ విధులను బహిష్కరించి మండల కేంద్రంమైన వేపాడ లో ర్యాలీ రాస్తారోకో నిర్వహించారు. బుధవారం సిఐటియు జిల్లా నాయకుడు చల్లా జగన్, జిల్లా రైతు సంఘం నాయకుడు చలుమూరి శ్యామ్, ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ముందుగా వల్లం పూడి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్,వెలుగు, ఉపాధి హామీ కార్యాలయాల వద్ద ర్యాలీ ప్రారంభించి ఎంపీడీఓ, తహసిల్దార్ కార్యాలయాల వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ రాస్తారోకోను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకుడు చల్లా జగన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల కోసమే పని చేస్తున్నాయి తప్ప కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు.గత 15 ఏళ్లుగా కనీస వేతన చట్ట సవరణ జరగలేదన్నారు. కార్మికులకు ఎటువంటి హక్కులు లేని లేబర్ కోడ్ లు తెచ్చారని తక్షణమే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించి పెంచిన పని గంటలు తగ్గించాలన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ లీడర్లు ఉమా, మంగ లక్ష్మి, రమాబాయి,ఆశా వర్కర్ల యూనియన్ లీడర్లు సన్యాసమ్మ, కుమారి, శాంతి, అబద్ధం, ఆనంద్, ఈశ్వరమ్మ నాగేశ్వరరావు తదితర యూనియన్ నాయకులతో పాటు అంగన్వాడీలు, ఆశా వర్కర్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు, భవననిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి







**యర్రగొండపాలెం జూలై 9 (అఖండ భూమి న్యూస్):** సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మె లో భాగంగా యర్రగొండపాలెం లోని సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు అన్ని బ్యాంకులను, పోస్టాఫీసును మూయించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న హక్కుల పరిరక్షణకై జరుగుతున్న పోరాటంలో అశేష ఉద్యోగ, కార్మిక, రైతు శ్రేణులు భాగస్వాములు కావాలని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, అప్రెంటిస్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కనీస వేతనం రూ.26,000గా నిర్ణయించి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో అమలు చేయాలన్నారు. ఎన్ పీఎస్ %ాఢ% సీపీఎస్ పెన్షన్ విధానాలు రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేసి పి.ఎఫ్., ఇ.యస్.ఐ, గ్రాట్యూటీతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టబద్ధం చేయాలన్నారు. ఉపాధిహామీ పథకం పట్టణాలలో కూడా అమలు చేసి 200 పని రోజులు కల్పించాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలన్నారు. రైతుల ఇచ్చిన హామీలో భాగంగా నల్లచట్టాలను పార్లమెంట్ లో అధికారికంగా రద్దు చేయాలన్నారు. కార్మికులకు రోజుకు 8 గంటలు పని దినాలు కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్థలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, మండల సహాయ కార్యదర్శి వై వెంకట శివయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, ఆవుల యోగయ్య, ఎస్కే పీరా తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం



నిత్య శ్రామికుడు చంద్రబాబు నాయుడు.

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

**ఆలమూరు,జూలై 9(అఖండ భూమి న్యూస్):** కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో సాగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం ఆలమూరు మండలం గుమ్మిలేరు, మోదుకూరు గ్రామాల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పనిచేసే ప్రభుత్వమే కూటమి ప్రభుత్వమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్య శ్రామికుడని వ్యాఖ్యానించారు. సుపరిపాలను తొలి అడుగు కార్యక్రమానికి వస్తున్న స్పందన చూసి వైసీపీ నేతలు బెంబేలెత్తుతున్నారని అభిప్రాయపడ్డారు. నాటి వైసిపి పాలనలో రాష్ట్రంలో భయానక వాతావరణం నెలకొని ఉండేదని, కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని బండారు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలవుతున్నాయని, తమకు భవిష్యత్తు లేదని గ్రహించి వైసిపి నాయకులు అసత్యాలు, అబద్ధాలు అదేపనిగా ప్రచారం చేస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవ ఈ నెలలో అమలవుతుందని, ఆగస్టు 15న చెల్లెమ్మలకు ఉచిత బస్ ప్రయాణం పథకం అమలులోకి వస్తున్నందున వైసీపీ నేతలు ముందుగానే బస్సులెక్కి అబద్దాలు ప్రచారాలుకు శ్రీకారం చుట్టారన్నారు. ఏడాదిలో జరిగిన అభివృద్ధిని మించిన అభివృద్ధి మరో నాలుగేళ్లలో జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రజాప్రభుత్వాన్ని ప్రతీ ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేము సైతం అంటూ డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీసుల చేయూత.




**ఆలమూరు,జూలై 9(అఖండ భూమి న్యూస్):** గత జూన్ నెల 26న విధి నిర్వహణలో భాగంగా ఆలమూరు నుంచి హైదరాబాదు వెళుతున్న ఆలమూరు పోలీస్ స్టేషన్ ఎస్సై ముద్దాల అశోక్ మరియు ఆత్రేయపురం పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ లు రోడ్డు ప్రమాదంనకు గురై మృతి చెందిన విషయం విదితమే. ఆ కుటుంబాలకు తోడుగా మేము ఉన్నాము అంటూ డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కు చెందిన అన్నీ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, సబ్ ఇన్స్పెక్టర్ లు,సర్కిల్ ఇన్స్పెక్టర్ లు మరియు ఇన్స్పెక్టర్ లు అందరూ కలిసి ఎస్సై ముద్దాల అశోక్ కు రూ.4 లక్షలు మరియు బ్లెసన్ జీవన్ కు రూ.4 లక్షలు కలిపి మొత్తం రూ.8 లక్షలు చెక్కులను జిల్లా ఎస్పీ బి కృష్ణారావు చేతుల మీదుగా ఆయా కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. అదే విధముగా 2014 బ్యాచ్ కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్ లు అదనముగా 68 వేల రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ బి కృష్ణారావు చేతుల మీదుగా ఎస్సై ముద్దాల అశోక్ కుటుంబ సభ్యులకు అందజేసినారు.ఈ కార్యక్రమంలో ఎడిషనల్ ఎస్పీ ఏవిఆర్ పిబి ప్రసాద్,కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీమోహన్,రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట డిఎస్పీ మురళీమోహన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ హెచ్ఆర్ సి రాష్ట్ర వైస్ ఛైర్మన్ గారపాటి



**ఆలమూరు,జూలై 9(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీమోహన్ ను మర్యాదపూర్వకంగా కలసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర వైస్ ఛైర్మన్ గారపాటి శ్రీనివాస్. ఎన్ హెచ్ఆర్ సి రాష్ట్ర వైస్ ఛైర్మన్ గా నియమితులైన తరువాత జనరల్ గా అధికారులను కలవడం జరుగుతుందని గారపాటి శ్రీనివాస్ తెలియజేసారు.

## అయ్యర్ గోపి సతీమణి రాధిక వైకుంఠ సమారాధనలో పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 9 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట అయ్యర్ హొటల్స్ అధినేత అలకాపురి మఠం గోపి భార్య రాధిక ఇటీవల మరణించడంతో బుధవారం గోకవరం రోడ్డు లోని క్షత్రియ కళ్యాణ మండపంలో వైకుంఠ సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం హాజరై రాధిక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులు గోపిని వారి కుమారులు శ్రీనివాస్ మాధవలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ డెవలపర్స్ అధినేత ఉప్పులూరి సత్యనారాయణ, దేవరపల్లి మూర్తి, కింగం రమణ, దాపర్తి సీతారామయ్య, మారిశెట్టి రాధా, దేగల సత్తిబాబు, కింగం రామకృష్ణ, డ్రిల్ మాస్టర్ శ్రీను, అల్లు అంజిబాబు, మారిశెట్టి గంగ తదితరులు పాల్గొన్నారు.

## గుండె పూడిలో సుపరి పాలన తొలి అడుగు.



**అల్లవరం మండలం జూలై 9 (అఖండ భూమి న్యూస్):** గుండెపూడి గ్రామంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు. ఈ ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలను స్వయంగా మీరే అందుకోవాలని ప్రభుత్వం చేకూర్చే ప్రతి పథకం ప్రతి లబ్ధిదారుడిగా అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఇంటింటికి కరపత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, వేగిరాజు వెంకటరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబురాజు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కదలి వెంకటేశ్వరరావు, అల్లవరం %ణఌ% ఛైర్మన్ దాట్ల గోపిరాజు, పచ్చిమాల ఏడుకొండలు, తోలేటి నానాజీ, సురేష్ రాజు, వడ్డి సుభాషిణి, గెద్దాడ శ్రీను, తోట నరసింహారావు, పోతుల నాగలక్ష్మి అప్పారావు, తిక్కిరెడ్డి శ్రీను, పోతుల నాగరాజు గుబ్బల నాగేశ్వరావు, గుంటూరు బాల, పోతుల నరసింహారావు , యాళ్ల కాసు బాబు, కోపనాతి వెంకటేశ్వరరావు, కాశీ విశ్వనాథరాజు, నాటు ధర్మరాజు , కొల్లి గోవిందరాజు, మరియు తదితరులు పాల్గొన్నారు

## 13 వరకే ఫిర్యాదులకుఅవకాశం

మండల వ్యవసాయ అధికారి కె.వరప్రసాద్.



**జి.మాడుగుల జూలై 9 (అఖండ భూమి న్యూస్):** జి మాడుగుల మండలం లో ఉన్నటువంటి అన్ని రైతు సేవా కేంద్రాలలో అన్నదాత సుఖీభవ, %ాఏ% కిసాన్ కు సంబంధించి అర్హుల జాబితాను అందుబాటులో ఉంచామని వ్యవసాయ అధికారి వరప్రసాద్ గారు తెలిపారు. జాబితాలో పేరు లేనివారు రైతు సేవా కేంద్రంలో అర్జీలు అందజేయొచ్చని, అన్నదాత సుఖీభవ పోర్టల్లోని గ్రీవెన్స్ మాడ్యూల్లోనూ ఫిర్యాదు చేయొచ్చని చెప్పారు. అందుకు ఈ నెల 13వరకే అవకాశం ఉంటుందని వెల్లడించారు. ఈ పథకం కింద ఈ నెలలోనే రూ.7వేలు రైతుల ఖాతాల్లో జమ కానున్నాట్టు తెలిపారు.

## పశు వైద్యుడు ఈదల శ్రీనివాస్ చౌదరి మృతి కి పలువు సంతాపం.





**ఆలమూరు,జూలై 9(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం పినపళ్ళ గ్రామీణ పశువైద్యాధికారి ఏపీ వెటర్నరీ నాన్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ఈదల శ్రీనివాస్ చౌదరి మృతి పట్ల పలువురు నాయకులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన ప్రముఖులు కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, అమరావతి మెట్రో సిటీ ఎండి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి (రిటైర్డ్ ఐఏఎస్) తో పాటు పలువురు ప్రముఖులు, నాయకులు, అధికారులు నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎంపీడీఓ సిహెచ్. సూర్యనారాయణ





**వేపాడ జూలై 9 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో గల ప్రతి ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్.సూర్యనారాయణ అన్నారు.కుమ్మపల్లి గ్రామ సచివాలయం పరిధిలో కుమ్మపల్లి కృష్ణారాయిడపేట గ్రామాలను ఆయన బుధవారం సందర్శించారు. సచివాలయ సిబ్బందికి,క్లాప్ మిత్రలకీ పారిశుధ్యం పనులపై శానిటేషన్ గురుంచి, తడి చెత్త పొడి చెత్త కలెక్షన్ గురుంచి స్వయముగా పరిశీలించారు.అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత మన అందరి పైన ఉన్నదన్నారు. కుమ్మపల్లి గ్రామంలో ఉన్న మంచినీటి సరఫరా ట్యాంకును, బోరు బావిను పరిశీలించి సిబ్బందికి ప్రతిరోజు క్లోరినేషన్ జరగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు నవుడు అరుణ శ్రీనివాసరావు, చేలుబోనిబాలబాబు,పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది. పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన రాజపూడి సొసైటీ నూతన ఛైర్మన్ ఉప్పలపాటి వెంకటేశ్వరరావు (బుల్ల బ్బు)



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 9 (అఖండ భూమి న్యూస్):** రాజపూడి సొసైటీ ఛైర్మన్ గా ఉప్పలపాటి వెంకటేశ్వరరావు (బుల్ల బ్బు) నియమితులయ్యారు. జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేటశాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్న ఉప్పలపాటి బుల్ల బ్బు రాజపూడి సొసైటీ త్రిసభ్య కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన చింతల బాబురావు (కన్నారావు జే కొత్తూరు) గండికోట శ్రీను (మన్యం వారి పాలెం)ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీల ఆధ్వర్యంలో సొసైటీలు మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. బుల్ల బ్బు మాట్లాడుతూ రాజపూడి సొసైటీ ఛైర్మన్ గా అవకాశం కల్పించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రాజపూడి సొసైటీని వారి సహకారంతో మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైతులకు సొసైటీ ద్వారా లభించే రాయితీలు అందిస్తూ వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. సొసైటీ ఛైర్మన్ గా నియమితులైన బుల్ల బ్బు కి పలువురు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, రేఖ బుల్లి రాజు, బుసాల విష్ణుమూర్తి, పోట్రూ కృష్ణ,గనిశెట్టి సన్యాసిరావు, నంగన శ్రీనివాసరావు, కందుల సత్యనారాయణ, ముమ్మన దుర్గ, తాండ్రంగి అచ్చారావు, వియ్యపు అప్పలస్వామి, పెద్దగాడ శ్రీను, బత్తుల వెంకన్న, చింత అప్పలరాజు, చంద్రపాటి నాని, కిలాని శివాజీ, కందుల వరప్రసాద్, పెదగాడ శ్రీను, గేద్దం అచ్చిరాజు, చింతా పండు తదితరులు పాల్గొన్నారు.

## వీరవరం సొసైటీ ఛైర్మన్ గా తోట సతీష్ కుమార్ (గాంధీ)

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు.



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 9 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో వీరవరం సొసైటీ ఛైర్మన్ గా తోట సతీష్ కుమార్ (గాంధీ) నియమితులైన ఆయన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకుని ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సత్కరించారు. వీరవరం సొసైటీ సభ్యులుగా నియమితులైన నమసాని త్రాసు, మణుగుల బాబ్జి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ వీరవరం సొసైటీ ఛైర్మన్ గా అవకాశం కల్పించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారికి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వారి సహకారంతో సొసైటీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైతులకు సొసైటీ ద్వారా లభించే రాయితీలు అందిస్తూ వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. సొసైటీ ఛైర్మన్ గా నియమితులైన తోట గాంధీకి పలువురు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, క్లస్టర్ ఇంచార్జి వీరారెడ్డి కాశిబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, నీలం శ్రీను, జ్యోతుల రాంబాబు, గో దేబాల, కంట శ్రీను, కంచుమర్తి రాఘవ, సూరిశెట్టి వెంకట శివ, గోదే దొరబాబు, కరణం బురయ్య, కానూరి కాసులు, నారాయణరావు, బీసెట్టి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వరిలో యాజమాన్య పద్ధతుల పాటిస్తే అధిక దిగుబడులు వ్యవసాయ అధికారిణి ఎం. స్వాతి



**వేపాడ జూలై 9 (అఖండ భూమి న్యూస్):** ఖరీఫ్ సీజన్లో వరివేసే రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారిణి ఎం. స్వాతి అన్నారు.మండలంలోని వేపాడ, వల్లంపూడి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులు సుడోమోనాస్తో విత్తన శుద్ధి చేయాలని సూచించారు.అలాగే వరి నాడుమడులలో యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు.అలాగే రైతులు వరి పంటకు ఇన్సూరెన్స్ కింద రూ. 200లు కట్టుకుంటే ఎకరాకు రూ.40 వేలు బీమా వర్తిస్తుందని అన్నారు.వరి పంటకు ఇన్సూరెన్స్ చేసుకునే రైతులు ఆగస్టు 15వ తేదీ వరకు వ్యవధి ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా మీ సచివాలయ రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ సీ.ఎన్. ఎఫ్, వ్యవసాయ సిబ్బంది, రైతు సేవా కేంద్ర వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## కిర్లంపూడి సొసైటీ ఛైర్మన్ గా కుర్ల చినబాబు

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు.





**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 9 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి సొసైటీ ఛైర్మన్ గా కుర్ల చినబాబు నియమితులైన ఆయన జగ్గంపేటశాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కిర్లంపూడి సొసైటీ సభ్యులుగా నియమితులైనపాఠంశెట్టి వెంకటలక్ష్మి నాగేశ్వరరావు, గండే రాయుడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ కిర్లంపూడి సొసైటీ ఛైర్మన్ గా అవకాశం కల్పించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వారి సహకారంతో సొసైటీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైతులకు సొసైటీ ద్వారా లభించే రాయితీలు అందిస్తూ వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. సొసైటీ ఛైర్మన్ గా నియమితులైన కుర్ల చిన బాబుకి పలువురు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, చదరం చంటిబాబు, తూము కుమార్, కాళ్ల వెంకటేష్, బోదిరెడ్ల సుబ్బారావు, మంచి కంటి శ్రీను, నంది బాలకృష్ణ, ఆడారి నానాజీ, మాదిరెడ్డి సూరిబాబు, ఎడ్ల మురళీకృష్ణ, చెప్పుల రాజేష్, కాళ్ళ మురళి, కరణం బుర్రయ్య, సాంబశివ, కంద సత్యానందం, ఇంటి తమాజీ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారీ ర్యాలీ

సిఐటియు జిల్లా కార్యదర్శి డికే ఎం రఫీ



**యర్రగొండపాలెం జూలై 9 (అఖండ భూమి న్యూస్):** దేశ వ్యాప్తంగా బుధవారం చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా యర్రగొండపాలెంలో సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె విజయవంతమైంది. కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సమ్మెను జయప్రదం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికే ఎం రఫీ మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసే చట్టాలు, ప్రైవేటీకరణ విధానాలు, నిబంధనల లోపాలతో కూడిన నూతన కార్మిక కోట్లు వంటి వాటి వల్ల దేశంలో శ్రమకారులకు భవిష్యత్తు అంధకారంగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం వేయాలన్న కుట్రలపై కార్మికులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆర్అండ్బి బంగ్లా నుంచి పుల్లలచెరువు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మల్లేశ్వరి, విజయలక్ష్మి, సుభాషిణి, పద్మావతి, ఆశా కార్యకర్తలు రమణమ్మ, జయలక్ష్మి సిఐటియూ నాయకులు అమీర్ భాష, సివిల్ సప్లై ముఠా నాయకులు నారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం

వలసంపేట పంచాయితీలో





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 9 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం వలసంపేట గ్రామపంచాయతీలో బుధవారం ఉద్యాన శాఖ మరియు పతాంజలి కంపెనీ వారి ఆధ్వర్యంలో పామాయిల్ తోటల విస్తరణ మహోత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి పామ్ ఆయిల్ రైతు సంఘం అధ్యక్షులు పివి సీతారామరాజు మాట్లాడుతూ నీటి వసతి కలిగిన రైతులందరూ పామాయిల్ పంటను నాటి అందులో పక్కన జాజి పిప్పళ్ళ వంటి అంతర్ పంటలు వేసుకోవడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చు అని తెలిపారు పతాంజలి సీనియర్ మేనేజర్ టి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎగ్జిబిషన్ మల్చింగ్ యాంత్రికరణం అంటే పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడు లు రావడం వల్ల ఎరువులు కూలీలు ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ పామాయిల్ కార్పొరేషన్ డైరెక్టర్ పైల పోతురాజు మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు ఇటం శెట్టి శ్రీనివాస్ పామాయిల్ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు

## గర్భిణీలు పోషక ఆహారాల ను తీసుకోవటం ఆరోగ్య దాయకం.

డౌనూరు పి హెచ్ సి వైద్యాధికారి వినయ్.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూలై 9 (అఖండ భూమి న్యూస్):** గర్భిణీ స్త్రీలు నెలల నిండుతున్న తొలి నాళ్ల నుండే రోజు ఆరోగ్యకరమైన పౌష్టికాహారం తీసుకోవాలని తద్వారా నే రక్త హీనత లేని పిల్లలు జన్మించేందుకు అవకాశం ఉంటుందని డౌనూరు పి హెచ్ సి వైద్యాధికారి వినయ్ అన్నారు. నెలవారి గర్భిణీ స్త్రీలకు నిర్వహిస్తున్న ప్రత్యేక పరీక్షల్లో భాగంగా బుధవారం ఇక్కడ పి హెచ్ సి కి వచ్చిన 35 మందినీ పరీక్షలు చేసి వారందరికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య ప్రయోజనాలు, ఏయే పౌష్టికాహారాలు తీసుకోవాలనేది వివరంగా తెలియజేసారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ఆయా గ్రామాల్లో అందిస్తున్న వైద్య సేవలు, సిబ్బంది పర్యవేక్షణ పై వైద్య సిబ్బందినీ, ఆశా వర్కర్ల ను అడిగి తెలుసుకున్నారు. ఏ గ్రామం నుండైనా గర్భిణీ స్త్రీలు ప్రసవ పరిస్థితికి రెండు వారాల ముందుగానే సుఖ ప్రసవం అయ్యేందుకు పి హెచ్ సి లకు తరలించాలని ఆశా వర్కర్ల కు తెలిపారు. డోలి మోత తో తీసుకు వచ్చేంత వరకు గ్రామాల్లోనే వేచి ఉండకుండా ముందస్తు జాగ్రత్తలు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు చూడాలని డాక్టర్ వినయ్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు, గర్భిణీలు పాల్గొన్నారు.

## పిట్టాచలం లో సి సి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూలై 9 (అఖండ భూమి న్యూస్):** ప్రజలకు అత్యవసరమైన పిట్టాచలం లో సిమెంట్ రోడ్డు నిర్మించి గ్రామస్తుల ఇబ్బందులు తొలగిస్తున్నట్లు సర్పంచ్ కోడ చింతల్లి, రాజబాబు, ఎంపీటీసీ పొడుగు రత్నం లు అన్నారు. కొయ్యూరు మండలం ఎం. మాకవరం పంచాయితీ లో ఉన్న పిట్టాచలంలో ట్రైబల్ వెల్ఫేర్ నిధులతో 82 మీటర్ల సి సి రోడ్డు నిర్మాణానికి బుదవారం సర్పంచ్ కోడా చింతాల్లి,ఎంపీటీసీ రత్నం ఉప సర్పంచ్ పోటుకూరు సత్యవతి ల ఆధ్వర్యంలో సి సి రోడ్డు పనులను ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాంబాబు, లొవరాజు, కార్యదర్శి బంగారయ్య, సూరిబాబు, పెంటయ్య, సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## చాపల మడుగు మరియు నాయుడుపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది





**పుల్లలచెరువు జూలై 9 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని చాపలమడుగు మరియు నాయుడుపాలెం గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న పత్తి, మొక్కజొన్న పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ వి.గోపి కృష్ణ గారు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ సంబంధించి కొత్తగా అప్లికేషన్స్ , గ్రీవెన్స్ పెట్టుకోవలసిన రైతులకు ఈనెల 13వ తారీకు వరకు అవకాశం ఉందని అర్హులు ఎవరైనా ఉన్నాయెడల వెంటనే రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లి మీ అర్జీని పెట్టుకోవలసినదిగా తెలిపారు. పంట సాగు చేసిన ప్రతి రైతు తమ విధిగా పంట నమోదుకి సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందికి సహకరించాలని తెలియజేశారు కౌలు రైతు రైతులందరూ మీ గ్రామంలో ఉన్న వీఆర్వోలు దగ్గరికి వెళ్లి %జజ=జ% కార్డులు తీసుకోవలసినదిగా తెలియజేశారు సిసిఆర్సి కార్డులు తీసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ, క్రాప్ ఇన్సూరెన్స్ మరియు ఇతర పథకములకు అర్హులుగా ప్రభుత్వం గుర్తిస్తుంది కనుక కౌలు తీసుకున్న రైతు సోదరులందరూ సిసిఆర్సి కార్డులను తీసుకోవలసినదిగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో %ూజుూ% మంత్రు కోటేశ్వరరావు నాయక్,%=ాఖ% సిబ్బంది లక్ష్మీబాయి, భాను మరియు రైతులు పాల్గొనారు .

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి అంగన్వాడీలు సమ్మె

తాసిల్దార్ కి వినతి పత్రం



**అనకావల్లి జిల్లా నాతవరం మండలం జూలై 9 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం తాసిల్దార్ కార్యాలయం వద్ద బుధవారం సిఐటియు కె ప్రసన్న ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని 12 గంటలు పని పెంపు ఉపసంహరించాలని స్కీం వర్కర్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ నాతవరం తాసిల్దార్ ఏ వేణుగోపాల్ కి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కె ప్రసన్న పద్మజ లక్ష్మి రాజేశ్వరి వరలక్ష్మి సత్యవతి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# పరామర్శలు కూడా పథకాలు.. ప్రణాళికల ప్రకారం చేయడం జగన్ కే చెల్లింది : ప్రత్తిపాటి

పంటగురించి..సాగు గురించి తెలియని వ్యక్తి పదవీకాంక్షతో ప్రభుత్వంపై బురదజల్లుతున్నాడు

2019 ఎన్నికలప్రచారంలో రైతులకిచ్చిన హామీల్లో జగన్ ఒక్కటీ నెరవేర్చలేదు.

కిలో పొగాకు రూ.36వేలన్న వ్యక్తి.... ఇప్పుడు కిలోమామిడి రూ.3వేలన్నా ఆశ్చర్యం లేదు

**చిలకలూరిపేట జూలై 9 (అఖండ భూమి న్యూస్):** రైతుల పరామర్శ పేరుతో గొప్పగా రక్తికట్టిద్దామన్న జగన్ నాటకం అభాసుపాలైంది. రైతులస్థానంలో కార్యకర్తల్ని ఉంచి బంగారుపాళ్యంలో వైసీపీ చేసిన విన్యాసాలను ప్రజలు ఛీ కొడుతున్నారు. పరామర్శల్ని కూడా పథకాలు... ప్రణాళికల ప్రకారం చేయడం జగన్ కే చెల్లింది తన హాయాంలో ప్రభుత్వవాటాగా పంటలబీమాకు విడుదల చేయాల్సిన సొమ్ము... చంద్రబాబు ప్రశ్నించేవరకు ఇవ్వని జగన్ నేడు రైతుల గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకోవడానికి కూటమిప్రభుత్వం అన్నిచర్యలు చేపట్టింది. రాజధానికి భూములిచ్చిన రైతులపై ప్రతీకారచర్యలకు పాల్పడిన వ్యక్తి.. రైతులసంక్షేమంపై మాట్లాడటం సిగ్గుచేటు. మామిడిలో ఎన్నిరకాలు ఉన్నాయో... ఏ రకం చెట్టుకి ఎన్నికాయలు కాస్తాయో తెలియని వ్యక్తి మామిడి రైతుల్ని పరామర్శించడానికి వెళ్లాడు. కిలోపొగాకు రూ.36వేలకు కొన్నారని చెప్పినట్టే.. ఇప్పుడు కిలోమామిడి రూ.3వేలు అన్నా ఆశ్చర్యంలేదు. పంటగురించి.. సాగు గురించి ఏమాత్రం అవగాహన లేని వ్యక్తి పదవీకాంక్షతో రగిలిపోతూ.. మంచిచేస్తున్న ప్రభుత్వంపై బురదజల్లుతున్నాడు.





**2019లో రైతులకు ఇచ్చిన హామీల్లో జగన్ ఒక్కటీ నెరవేర్చలేదు**

2019 ఎన్నికల ప్రచారంలో తాను ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలోరైతురాజ్యం వస్తుందని జగన్ ఊదరగొట్టింది నిజం కాదా? ప్రతి రైతు కుటుంబానికి పంటసాయంగా రూ.50వేల ఆర్థిక సాయం చేస్తానన్నాడు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు వడ్డీలేని పంటరుణాలు అన్నాడు. ఉచితంగా బోర్లు వేయిస్తానన్నాడు. వ్యవసాయానికి పగటిపూటే 9గంటల నాణ్యమైన విద్యుత్ ఉచితం అన్నాడు. రైతులు పైసా కట్టకుండా ప్రభుత్వమే మొత్తం పంటలబీమా సొమ్ము చెల్లిస్తుంది అన్నాడు. రూ.3వేలకోట్లతో ధరలస్థిరీకరణ నిధి, రూ.4వేలకోట్లతో ప్రకృతి విపత్తుల సహాయ నిధి ఏర్పాటు చేస్తానన్నాడు. వీటిలో ఏ ఒక్కహామీని ఐదేళ్ల పాలనలో జగన్ అమలుచేయలేదు. పైగా చంద్రబాబు అంతకుముందు రైతులకు సబ్సిడీపై అందించిన డ్రిప్.. స్ప్రింక్లర్లు, యాంత్రీకరణ పరికరాలు, టార్పాలిన్లు.. ట్రాక్టర్ల పంపిణీని జగన్ పూర్తిగా పక్కన పెట్టేశాడు. తన ప్రభుత్వం, పార్టీలోని వారు రైతుల్ని లం...కొడుకలని తూలనాడినా, డ్రామాలాడుతున్నారని దెప్పిపొడిచినా జగన్ రైతులపక్షాన మాట్లాడలేదు. చంద్రబాబు అసెంబ్లీలో నేలపై కూర్చొని నిరసన తెలిపితే అర్థరాత్రి అరకొరగా పంటల బీమాసాయం విడుదల చేయించిన వ్యక్తి జగన్. అలాంటి వ్యక్తి నేడు రైతులకు కష్టం వచ్చింది.. నష్టపోతున్నారని గగ్గోలు పెట్టడం కేవలం రాజకీయడ్రామానే.

**చంద్రబాబు, కూటమిప్రభుత్వం రైతులకు చేసేది జగన్ కు కనిపించదు**

సరైన ధరలేదని, రైతులు నష్టపోకూడదనే చంద్రబాబు మిర్చి, పొగాకు, కోకో, మామిడి ఉత్పత్తుల్ని ప్రభుత్వమే కొనేలా చేశారు. ఇప్పటికే పొగాకు రైతులకు రూ.270కోట్ల వరకు చెల్లించారు. మామిడికి ప్రభుత్వం తరుపున కిలోకు రూ.4లు చెల్లిస్తున్నారు. కర్ణాటకలో కిలోకు రూ.2లు మాత్రమే అక్కడిప్రభుత్వం ఇస్తుంటే అది జగన్ కు.. ఆయన సాక్షిపత్రికకు గొప్పగా కనిపించింది.చంద్రబాబు..కూటమి ప్రభుత్వం చేసేది మాత్రం ఎప్పటికీ కనిపించదు. ఎందుకంటే ప్రజల సమస్యలు.. వారి కష్టసుఖాలు జగన్ కు అనవసరం. ఆయనకు కావాల్సింది అధికారమే. ఆ అధికార యావతోనే పర్యటనలు..పరామర్శల పేరుతో రాష్ట్రంలో అలజడి..ఆందోళనలు సృష్టించి తన పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# అక్రమణలను వారం రోజుల్లోగా తొలగించాలని, లేని పక్షంలో మున్సిపాలిటీ స్వయంగా తొలగిస్తారు



రోడ్లపైకి వచ్చే వారిపై తీవ్ర చర్యలు తీసుకుంటాం

జరిమానాలు విధించడంతో పాటు కేసులు కూడా పెడతాం

మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు హెచ్చరిక

**చిలకలూరిపేట జూలై 9 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో అక్రమణలకు గురైన రోడ్లు, ట్రాఫిక్ సమస్యలు మరియు ప్రమాదాలపై మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు మీడియాకు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసరావుపేట సర్కిల్ నుంచి నరసరావుపేటకు వెళ్లే దారిలో, టిడ్కో, పసుమరు ప్రాంతాలలో ఇళ్లు కేటాయించినప్పటికీ, ప్రజలు గుడిసెలు వేసుకుని రోడ్లపైనే వ్యాపారాలు కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. అడ్డరోడ్డు సెంటర్లోనే కోటప్పకొండ రోడ్డులో షాపులు, కేబీ రోడ్డు, నరసరావుపేట సర్కిల్ నుంచి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం వైపు వెళ్లే రోడ్లలో కూడా ఆక్రమణలు అధికంగా ఉన్నాయని, దీని వల్ల ట్రాఫిక్ అంతరాయాలు, ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

**ట్రాఫిక్ సమస్యలకు కారణం...**

అనేకసార్లుఆక్రమణలుతొలగించినప్పటికీ, వ్యాపారస్తులు తిరిగి రోడ్లపైకి వచ్చి ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతున్నారని శ్రీహరి బాబు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్ అధికారులు త్వరలో రోడ్లపై మార్కింగ్ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. మార్కింగ్ దాటి రోడ్లపైకి వచ్చే వారిపై తీవ్ర చర్యలు తీసుకుంటామని, జరిమానాలు విధించడంతో పాటు కేసులు కూడా పెడతామని ఆయన హెచ్చరించారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా, పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అక్రమణలను వారం రోజుల్లోగా తొలగించాలని, లేని పక్షంలో మున్సిపాలిటీ స్వయంగా తొలగించి, అందుకు అయ్యే ఖర్చులను అక్రమణదారుల నుంచి వసూలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. దీనికి సంబంధించిన నోటీసులు రెండు మూడు రోజుల్లో సర్వ్ చేయబడతాయని ఆయన తెలియజేశారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా, సజావుగా కార్యకలాపాలు సాగించడానికి ప్రజలు, పోలీసులు సహకరించాలని ఆయన కోరారు.

## డాక్టర్ గ్లోరిని పరామర్శించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐడుగు కృష్ణ జూలై 9 (అఖండ భూమి న్యూస్):** పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభానికి ముందుగా పిట్టల వాని పాలెం మండలం తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటిని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ప్రత్యేకంగా ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తనకు జరిగిన సర్జరీ తెలుసుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సంవత్సర కాలములో జరిగిన ప్రభుత్వ పథకాల అమలు గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తేవాలని చట్టపరమైన, న్యాయ పరంగా పరిష్కారం చేద్దాము అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా %ూ%4 క్రింద బర్మా ఉష కి నీటి కొళాయి ఏర్పాటుకు అంగీకరించారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక శాసనసభ్యులు నరేంద్ర వర్మ గారి వెంట నియోజకవర్గ నాయకులు, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## సొంగు పాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐడుగు కృష్ణ జూలై 9 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం సంగు పాలెం గ్రామంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బుధవారం పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి,పెట్టుబడులు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలను ప్రజలకు అందించారు ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని,వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నిజం పిట్టలవానిపాలెం మండల అధ్యక్షుడు అఫ్జల్ గ్రామ పార్టీ అద్యక్షుడు కడియాల వర ప్రసాదరావు,క్లస్టర్ ఇన్ ఛార్జ్ వెంకటపతిరాజు , సీనియర్ నాయకులు లోకయ్య డాక్టర్ గ్లోరి యానెట్ క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్ ఛార్జ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పుల్లలచెరువు సెంటర్లో అంగన్వాడి ఆశ వర్కర్లు ర్యాలీ లిచేశారు





**పుల్లలచెరువు జూలై 9 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం బస్టాండ్ సెంటర్లో , కార్మిక సంఘాలు సి ఐ టి యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా ఉద్యమం కేంద్ర ప్రభుత్వం లోని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న చట్టాలను వ్యతిరేకిస్తూ బుధవారం రోజు పుల్లలచెరువు బస్టాండ్ సెంటర్లో సమ్మె నిర్వహించడం జరిగింది. రైతులకు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని, ఆశా వర్కర్లకు, అంగనీవాడీ వర్కర్లకు, కనీస వేతనం 26,000 ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం వర్తించేలా చూడాలని డిమాండ్ చేశారు. పుల్లలచెరువు బస్టాండ్ నుంచి ఎంపీడీవో ఆఫీస్ తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ రాస్తారోకోను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకు బొజ్జ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల కోసమే పని చేస్తున్నాయి తప్ప కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. గత 15 నెలలుగా కనీస వేతన చట్టం సవరణ జరగట లేదన్నారు. కార్మికులకు ఎటువంటి హక్కులు లేని లేబర్ కోడ్ లు తెచ్చారని తక్షణమే నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కీన్ వక్కలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఉద్యోగ భద్రత కల్పించి పెంచిన పని గంటలు తగ్గించాలన్నారు. ఈ ఆందోళన కార్యాలయంలో అంగన్వాడి యూనియన్ లీడర్ల నాయకులతోపాటు అంగన్వాడి లు ఆశ వర్కర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు భవన కార్మికులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చేర్మెన్ డైరెక్టర్ వైద్యం శాంతారాం వినతి పత్రం ఇచ్చిన ఉప్పర సంఘము దేవస్థానం నాయకులు

ఉప్పర కుల సంఘం నాయకులకు కూటమి నాయకులు సహకారం అండగా నిలుస్తాం

ఆదోని శాసనసభ్యులు పార్థసారథి వాల్మీకి సహకారంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి గుడిసె అదికృష్ణమ్మా సహాయ సహకారాలు అందిస్తాం



**జూలై 9 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గం నందు ఇంద్రానగర్ కాలనీకి చెందిన ఉప్పర సంఘము మరియు ఇతర బీసీ కులాల నాయకులు వైద్యం శాంతారాం గారికి వినతి పత్రం అందించడం జరిగింది తిరుమల తిరుపతి దేవస్థానం పోర్టు డైరెక్టర్ వైద్యం శాంతారాం మాట్లడుతూ తన వంతు సహాయ సహకారాలను తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధి కొరకు ఏర్పాటు పడతానని అన్నారు ఇతర బీసీ కులాలైన అయినటువంటి ఆ వీధి నందు దాదాపుగా 8000 మంది కుటుంబాలు నివసిస్తున్నారు అందులో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఉన్నది ఆ దేవాలయమునకు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం చేరడానికి ఒక కళ్యాణమట్టపాన్ని నిర్మించవలసిందిగా టీటీడీ బోర్డు డైరెక్టర్ శాంతరమ్ ఆ సంఘం నాయకులు కు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉప్పర కుల దేవస్థానం అధ్యక్షుడు రాముడు ఉపాధ్యక్షులు చిన్న ఈరన్న కోశాధికారి శాంతమూర్తి శ్రీనివాసులు ఉల్లూరు శ్రీనివాసులు ఇందిరానగర్ చెందిన బీసీ నాయకులు వడ్డెమన్ గోపాల్ మొదలగు నాయకులు పాలుగోన్నారు

## రాయుడు దొరబాబు కి ఘనంగా సన్మానం చేసిన మురళి రాజు





**ప్రత్తిపాడు జూలై 9 (అఖండ భూమి న్యూస్):** మురళి రాజు నివాసంలో ధర్మవరం గ్రామానికి చెందిన శ్రీ రాయుడు దొరబాబు కి ఘన సన్మానం ఏర్పాటు చేయడం జరిగింది అంతర్జాతీయ సాంస్కృతి పరిశోధన విశ్వవిద్యాలయం తమిళనాడు నిర్వహాలు మరియు రియాల్టీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుంచి సేవా రత్నం అవార్డు గ్రహీత శ్రీ రాయుడు దొరబాబు ని అభినందిస్తూ ఐదు రాష్ట్రాల్లో అయ్యప్ప స్వాములు భక్తులు సిఫారసు మేరకు దొరబాబు చేసినటువంటి అయ్యప్ప స్వాములు పూజల్లో వారు అందించినటువంటి సేవలను గుర్తించి ఈ అవార్డు అందుకోవడం జరిగిందని అదేవిధంగా పత్తిపాడు లో శ్రీ అయ్యప్ప స్వామి వారి కోటి బిల్వార్చన వచ్చిన పూజా కార్యక్రమంలో కీలకపాత్ర పోషించినటువంటి దొరబాబు కి అదేవిధంగా అనేక అయ్యప్ప స్వామి పూజల్లో వారు అందించినటువంటి సహకారాన్ని గుర్తించి దొరబాబు కి ఈ అవార్డు వచ్చిందని ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు మహిళలు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని వారిని అభినందిస్తూ ఇలాంటి సేవలు మరిన్ని చేసి ఇంకా అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు ఇది దొరబాబు కే కాకుండా ధర్మవరం గ్రామానికి గర్వకారణం అని మురళి రాజు అన్నారు

అఖండ భూమి

గురువారం 10-07-2025

# ఊపిరితిత్తుల మార్పిడి కోసం సకాలంలో ఓ నెగిటివ్ రక్తం అందజేత

26 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన బద్దం నిశాంత్ రెడ్డి..

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 9 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాదులోని సికింద్రాబాద్ యశోద వైద్యశాలలో వేలంపాటి త్రివేణి (43) ఊపిరితిత్తుల మార్పిడి ఆపరేషన్ కావలసిన ఓ నెగిటివ్ రక్తం అందుబాటులో లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలుడు సంప్రదించడంతో భిక్కనూరు మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన బద్దం నిశాంత్ రెడ్డికి తెలియజేయడంతో వెంటనే కామారెడ్డి నుండి హైదరాబాద్ వెళ్లి సకాలంలో ఓ నెగిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో 26వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన గడ్డం నిశాంత్ రెడ్డికి ఉప్పల శ్రీనివాస్ గుప్త తరఫున అభినందనలు తెలియజేశారు.సమాజంలో ఎవరికో ఇబ్బంది వస్తే నాకేమిటి అనే భావనను వదిలి పెట్టాల్సిన అవసరం ఉందని,తోటి వారికి సాధ్యమైనంత వరకు సహాయం చేయాల్సిన అవసరం సమాజంలోని ప్రతి ఒక్క వ్యక్తి పైన ఉందని అలాంటి గొప్ప ఆదర్శవంతమైన వ్యక్తులలో నిశాంత్ రెడ్డి ఒకరిని వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు.

## జమిలికి ఓకే.. కానీ సమస్యలను ఎత్తిచూపిన మాజీ సీజేఐలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 9 (అఖండ భూమి న్యూస్):** లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే విధానానికి పలువురు సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు మద్దతు ప్రకటించారు. అయితే ఎలక్షన్ కమిషన్‌కు అసాధారణ అధికారాలు కట్టబెట్టడం వంటి అంశాల్లో స్పష్టత, పారదర్శకత అవసరమని మాజీ సీజేఐలు జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేఎస్ కేహార్, జస్టిస్ రంజన్ గొగోయ్ అభిప్రాయపడ్డారు. జమిలీ సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీకి చంద్రచూడ్ తాజాగా తన అభిప్రాయాలను నివేదించారు. ఒకే దేశం, ఒకే ఎన్నికల విధానానికి మద్దతిస్తూనే 'జమిలీ'లో సవరించాల్సిన లోపాలున్నాయని వ్యాఖ్యానించారు. లోక్‌సభతోపాటు అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమన్న విపక్షాల వాదనను తప్పుబట్టారు. అయితే ఈసీపై అజమాయిషికి తావులేకుండా అసాధారణ అధికారాలు కట్టబెడుతూ రాజ్యాంగ సవరణ బిల్లులో చేసిన ప్రతిపాదనలను చంద్రచూడ్, గొగోయ్ తప్పుబట్టారు. సంయుక్త పార్లమెంటరీ కమిటీ ముందు చంద్రచూడ్‌తోపాటు మరో మాజీ సీజేఐ జేఎస్ కేహర్ జూలై 11న అభిప్రాయాలను వినిపించనున్నారు. జమిలి కోసం అసెంబ్లీల కాలపరిమితిని తగ్గించడం, పెంచడం వంటి నిర్ణయాలు తీసుకునే అధికారం ఈసీకి కట్టబెట్టాలన్న ప్రతిపాదనతో చంద్రచూడ్ విభేదించారు. మాజీ సీజేఐలు యు.యు.లలిత్, గొగోయ్ ఇప్పటికే అభిప్రాయాలను కమిటీ ఎదుట వెల్లడించారు.

## అకౌంట్లో మినిమమ్ బ్యాలెన్స్ నిబంధనను ఎత్తివేస్తూ కొన్ని బ్యాంకులు నిర్ణయం..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 9 (అఖండ భూమి న్యూస్):** కెనరా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జులై 1 నుంచి, %దీూదీ% జులై 2 నుంచి, ఇండియన్ బ్యాంకు జులై 7వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమలు చేస్తున్నట్లు తెలిపాయి. ఎస్బిఐ 2020లోనే మినిమమ్ బ్యాలెన్స్ పై రుసుమును ఎత్తివేసింది. మిగతా బ్యాంకులు సైతం ఇదే పంథాలో ముందుకెళ్లాలని ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు.

## మంత్రి లక్ష్మణ్ ను కలిసిన పల్లె



**జూలై 9 (అఖండ భూమి న్యూస్):** వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా నియమితులైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను బుధవారం నాడు టి పి సి సి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి, సార్ వాళ్ళతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంస్థ గతపై వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## గాయపడిన కార్మికుడిని పరామర్శించిన బండ్రు





**యాదగిరిగుట్ట జూలై 9 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో గల ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్స్ లిమిటెడ్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో గాయపడి సికింద్రాబాద్లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గుజ్జ బాలరాజు ను మంగళవారం రాత్రి రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్లు శోభారాణి ప్రభాకర్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు....

## ఒక్క రోజు కోసం సమ్మెకు దిగిన భీంగల్ ఏఎన్ఎంలు





**బాల్కొండ నియోజకవర్గం జూలై 9 (అఖండ భూమి న్యూస్):** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని 29 కార్మిక చట్టాల్ని పునరుద్ధరించాలి కనీస వేతనాలు నెలకు 26000 నిర్వహించాలి కాంట్రాక్ట్ మరియు అవుట్సోర్సింగ్ విధానం రద్దు చేయాలి ఎన్ హెచ్ ఎం ఎంప్లాయిస్ రెండవ ఏఎన్ఎం ఈసి ఏఎన్ఎం అర్బన్ అర్బన్ హెల్త్ సెంటర్స్ హెల్త్ సెంటర్ ఏఎన్ఎం వన్ జీరో ఫోర్ వన్ జీరో ఎయిట్ హెచ్ ఆర్ డి ఏఎన్ఎం లతోపాటు 104 108 102 ఆరోగ్య మిత్ర 20 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న మమ్మల్ని ఏ ప్రభుత్వం కూడా మమ్మల్ని పట్టించుకోవడంలేదని కరుణ సమయంలో ప్రాణాలకు తెగి విధులు నిర్వహించిన మమ్మల్ని ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమని ఏఎన్ఎంలు రోడ్ ఎక్కిన సంఘటన ఈరోజు వెలుగులోకి వచ్చింది దీనికి ప్రభుత్వం వెంటనే మా డిమాండ్ లని మమ్మల్ని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం ఉద్యోగా భద్రత కల్పించాలని మా డిమాండ్ 20 సంవత్సరాల క్రితం ఉద్యోగంలో చేరినప్పుడు ఉన్న మాకు ఉద్యోగంలో తీసుకున్నప్పుడు ఇప్పుడు మమ్మల్ని మళ్ళీ ఎగ్జామ్ లేకుండానే రెగ్యులర్ చేయాలని మేము ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో భీంగల్ ఏఎన్ఎంలు పెద్ద సంఖ్యను పాల్గొన్నారు

# సార్వత్రిక సమ్మెకు రైతు సంఘం మద్దతు

కొండు బానే ష్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రైతు సంఘం.



**బెల్లంపల్లి జూలై 9 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండల కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్.కె.ఎమ్) తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగాకొండూ బానేష్ మాట్లాడుతూ...బుధవారం జరుగుతున్నటువంటి సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.అలాగే కేంద్ర ప్రభుత్వం గతంలో రహితంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సూచించినట్లు సమగ్ర ఉత్పత్తి ఖర్చు (సి.2.)కు50 శాతం కలిపి మద్దతు ధరకు నిర్ణయించాలని,ఇది రైతులకు చట్టబద్ధంగా అందాలని,దీనికి అనుగుణంగా వ్యవసాయేత్పత్తుల సేకరణ చేయాలని,ఎస్ కే యం డిమాండ్ చేస్తుందన్నారు.రైతుల రుణాలన్నీ మాఫీ చేసి రుణ వియోచన చట్టం చేయాలని ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగ పడే విధంగా మార్చాలని రైతు ఉద్యమంపై నిర్బంధాన్ని ఆపాలని విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నదన్నారు.భారత్ అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం రైతుల ప్రయోజనాలను పణంగా పెడుతున్నందువల్ల ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఎస్.కె ఎమ్.డిమాండ్ చేస్తున్నది.అదేవిధంగా ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలని, కూలి రోజుకు 600కు పెంచాలని, రైతులు,వ్యవసాయ కార్మికులకు కనీస పెన్షన్ ను రూ.10.000 ఇవ్వాలని ఎస్.కె. ఎమ్ డిమాండ్ చేసింది.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల అమలును వ్యతిరేకిస్తూ ఈ సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి.ఈ లేబర్ కోడ్ లు కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను మమ్ము చేస్తూ కార్పొరేట్ యజమాన్యాలకు అనుకూలంగా రూపొందించారు.ఏ హద్దు అదుపు లేని ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్నదని.అమలు చేయబడుతున్న నాలుగు లేబర్ కోడ్ లు కాంట్రాక్టు కార్మికుల నియామకాన్ని చట్టబద్ధం చేస్తుందని,యాజమాన్యం ఇష్టం వచ్చినప్పుడు కార్మికులను పనిలో తీసుకొని ఆ తరువాత వారిని పని నుండి తొలగించే విధానం అమలుకు దారితీస్తుందని,అందువల్ల ఈ కోడ్ ల అమలును తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. కార్మికుల ఆరోగ్యానికి,వారి మనుగడకు సంక్షేమానికి ఈ కోడ్ లు వ్యతిరేకం ఈ కార్మికులంతా రైతు కుటుంబాల నుండి వచ్చిన వారేనని అందువల్ల వీరి సమస్యల పరిష్కారం జరుగుతున్న సమ్మెకు ఎస్.కె.ఎమ్. మద్దతుగా నిలబడుతుందన్నారు.అదే విధంగా విద్యుత్ రంగ కార్మికులు ఆందోళనకు ఎస్.కె.ఎమ్ పూర్తి మద్దతును ప్రకటిస్తున్నది.వీరు విద్యుత్ ప్రైవేట్ కరణను. ముందుగా చెల్లించి వాడుకునే మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్నారు.గృహ వినియోగ దారులందరికీ 300ల యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నది.ఏకపక్ష నిర్ణయాలతో కూడిన అమెరికా వాణిజ్య ఒప్పందం వీలు కల్పిస్తున్నది.భారీ రాయితీలతో ఉత్పత్తి అయ్యే అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులతో భారత రైతులు పోటీ పడలేరు.ఈ సందర్భంలోనే అమెరికా తన కంపెనీలకు ఆహార రంగంలో కూడా భారత దేశంలో వ్యాపారం చేయడానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని ఒత్తిడి చేస్తుంది. ఏ సుంకాలు లేని అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతి భారత రైతులను నిస్సహాయ స్థితిలో పడేసి దివాలా తీస్తుంది,పాలు,పాల ఉత్పత్తులు, సోయ, చిక్కుడు,పత్తి,గోధుమలు,మొక్కజొన్న బియ్యం,పప్పుధాన్యాలు,నూనె గింజలు జన్యు మార్పిడి పంటలు,పండ్లు, కూరగాయలు,శుద్ధి చేసిన ఆహార చౌక దిగుమతులు భారత రైతుల ఆదాయాన్ని వారి జీవనాన్ని కొల్లగొడుతాయి,ఇదే సమయంలో భారత ప్రజ పంపిణీ వ్యవస్థను విచ్ఛిన్నం చేసేందుకు మోడీ ప్రభుత్వం పై ట్రంప్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఒత్తిడి చేస్తుందన్నారు.అలాగే ఇంధనం, ఎరువుల సరఫరాల్లో రైతులకు ఇస్తున్న రాయితీలను ఉపసంహరించేందుకు కూడా ఒత్తిడి చేస్తుంది,ఇదే సమయంలో అమెరికాకు అనుకూలంగా భారత పేటెంట్ చట్టాన్ని మార్చాలని ఒత్తిడి చేస్తుంది,ఇవన్నీ భారత ఆహార భద్రతను రైతుల మనుగడను ప్రమాదంలో పడేసేవే. నని రైతు,కార్మిక,వ్యతిరేక విధానాలను మానుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శనిగారపు ఎల్లయ్య, రైతు సంఘం కన్నెపల్లి గ్రామ కార్యదర్శి అతిమల విజయ,మర్మల,సుజాత, తోటపల్లి దానయ్య. పిట్టల సరోజ. చికినం పద్మ,బుడిమ వెంకటేష్,బోయిరి లక్ష్మి,కిరణ్ కుమార్,బోయిరి తారక, తదితరులు పాల్గొన్నారు...

# బెల్లంపల్లి సీఐటీయూ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సర్వత్రిక సమ్మె భారీ ర్యాలీ







**బెల్లంపల్లి జూలై 9 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బుధవారం సిఐటియు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ర్యాలీ స్థానిక బాల గంగాధర్ తిలక్ స్టేడియం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి కాంట చౌరస్తలో సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సభ అధ్యక్షత చల్లూరి దేవదాసు సిఐటియు మండల కన్వీనర్ అధ్యక్షత వహించారు.ఈసభను ఉద్దేశించి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు గోపాల్ మాట్లాడారు...ఈనాలుగు లేబర్ కోడ్స్ వలన కార్మికులకు జరిగే నష్టాలను వివరించారు.నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని,కనీస వేతనం నెలకి 26,000/-రూపాయలుగా నిర్ణయించాలి ఔట్సోర్స్ పిక్చర్ వంటి రూపాలలో వివిధ పథకాల కింద పనిచేస్తున్న కార్మికులకు క్యాజువల్స్ చేయరాదు,సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని,నెలకు కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని,అసంఘటిత కార్మికులు అలాగే వ్యవసాయ కార్మికులతో సహా అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని,పెన్షన్తో సహా సమగ్ర సామాజిక భద్రతలో అందరిని భాగస్వాములను చేయాలి.పాత పెన్షన్ పథకాన్ని పునర్దించాలి ఎన్పిఎస్ యుపిఎస్ ను రద్దు చేయాలి.దరఖాస్తు పెట్టినట్లు నుండి 45 రోజుల వ్యవధిలో కార్మిక సంఘాల తప్పనిసరి రిజిస్టర్ చేయబడాలి ఐఎల్ఓ సమావేశాలు సి87 సీ98 లను తక్షణమే ఆమోదించాలని ధరల పెరుగుదలను నియంత్రించాలని ఆహారం మందుల వ్యవసాయ పనిముట్ల ఎరువుల యంత్రాల వంటి ముఖ్యమైన వస్తువులపై జీఎస్టిని తొలగించాలని పెట్రోలియం ఉత్పత్తులు వంటగ్యాస్పై సెంట్రల్ ఎక్స్ఛేంజ్ పన్నును గణనీయంగా తగ్గించాలి.ఆహార భద్రత చట్టానికి హామీ ఇవ్వాలి ప్రజా పంపిణీ వ్యవస్థను సర్వత్రికం చేయాలి.ప్రభుత్వ రంగ సంస్థల ప్రభుత్వ విభాగాల ప్రవేశికరణను ఆపాలి నేషనల్ పైప్ లైన్ ఇన్ ఎంపీ ను వెనక్కి తీసుకోవాలి అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర నిర్ధించాలని,చట్ట పరమైన హామీ ఇవ్వాలని విద్యుత్ సవరణ బిల్లు 2022ను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ పరవైటీకరణను ఆపాలి ఫ్రీ ఫైడ్ స్మార్ట్ మీటర్లు పెట్టకూడదు.పని హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలి.ఉచిత విద్య హక్కు ఉచిత ఆరోగ్య హక్కు నీరు అందరికీ పరిశుద్యం అందుబాటులోకి తేవాలి.నూతన విద్యా విధానం ఎన్ఇపి 2020 ను రద్దు చేయాలి,అందరికీ గృహ నిర్మాణం అమలు చేయాలి,అటవీ హక్కుల చట్టాన్ని ఎఫ్ఆర్ఏ కఠినంగా అమలు చేయాలి వెల్ఫర్ ఫండ్లోకి వచ్చిన చంద నిధులలో నిధులతో నిర్మాణ కార్మికులకు ఈఎస్ఐ కవరేజ్ ఇవ్వాలి ఆరోగ్య పథకాలకు ప్రసూతి ప్రయోజనం ఈశ్వరంలో నమోదు చేసుకున్న కార్లు అందరికీ కార్మికులందరికీ జీవిత మరియు వైకల్యం బీమా ఇవ్వాలి అత్యధిక సంపన్నుల పైన కార్పొరేట్ల పైన విధిస్తున్న పన్నును పెంచాలి సంపాద పన్ను మరియు వారసత్వ సంపన్నును తిరిగి ప్రవేశపెట్టాలి.భావ ప్రకటన స్వేచ్ఛ అసమ్మతి హక్కు మత స్వేచ్ఛ విభిన్న సంస్కృతులు భాషలు చట్టం ముందు సమానత్వం దేశ సమాఖ్య నిర్మాణం మొదలైన రాజ్యాంగం ప్రాథమిక విలువైనదని దాడిని ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు జంజీరాల భానుమతి,కార్యదర్శి కోట రాజమణి, జిల్లా నాయకులు వీరానిక,అనురాధ, జిల్లా ఆశ నాయకురాలు భాగ్యలక్ష్మి,ఐకెపి మండల అధ్యక్షుడు పోశం,పోస్టల్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ,మునిసిపల్ జిల్లా నాయకుడు ఎస్.కె యాకూబ్, ప్రభాకర్ సుమన్ రైల్వే జిల్లా అధ్యక్షుడు బి.విశ్వనాథ్,సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుమాస అశోక్,మధ్యాహ్న భోజన నాయకులు వివిధ యూనెల నాయకులు తదితరులు అందరూ పాల్గొన్నారు...

# ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని జాబితా సిద్ధం చేశారు ఇవ్వడం మరిచారు






**బెల్లంపల్లి జూలై 9 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బీజేపి పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి ఆధ్వర్యంలో బుధవారం ఆర్డిఓ కు ఇండ్ల పట్టాలు,ఇందిరమ్మ ఇల్లు అర్హులకే ఇవ్వాలని బెల్లంపల్లి ఆర్ డి ఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దార కళ్యాణి,రాచర్ల సంతోష్ లు మాట్లాడుతూ...బెల్లంపల్లి పట్టణంలో సుమారు100.సంవత్సరాలుగా నివసిస్తున్న 34 వార్డుల ప్రజలందరి చిరకాల కోరిక ఇళ్ల పట్టాలు,ఈ ఇళ్ల పట్టాల గురించి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు వాటి ఊసే లేకుండా పోయిందన్నారు.గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం అనేకసార్లు ఇళ్ల పట్టాల కోసం డీడీలు కట్టించి చాలా సార్లు తిప్పించడం జరుగుతుంది.కానీ ఇళ్ల పట్టాలూ మాత్రం రావడం లేదు.అంతేకాకుండా అర్హులు అని చెప్పి వార్డుకి 25 మంది చొప్పున ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని జాబితా సిద్ధం చేశామన్నారు,కానీ ఏ వార్డులో కూడా ఇందిరమ్మ ఇళ్ల ఊసే లేకుండా పోయింది. అందువల్ల స్థానిక ఎమ్మెల్యే అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు అలాగే ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేపించి ఇప్పించ వలసిన బాధ్యత వారిపై ఉందన్నారు. వారు వెంటనే స్పందించి మంజూరు చేయగలరని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కొని రాజుల అరవింద్, తాండూరు మండల ఇన్చార్జ్ మద్దర్ల శ్రీనివాస్,సీనియర్ నాయకులు వేల్పుల రాజయ్య,వడ్నాలస్వామి,జీదుల రాములు,ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్,పట్టణ కోశాధికారి సంతోష అగర్వాల్,ఎర్రోజు శ్రీనివాస్,పుల్లే ప్రశాంత్,తోటపల్లి ఓం సాయి,కోదాటి కళావతి,రాఫిల్ పుల్లూరి రాము,కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# 10000 ప్రాథమిక పాఠశాలల్లో హెడ్మాస్టర్ పోస్టులు వెంటనే మంజూరు చేయాలి




టి పి టి ఎఫ్ కామారెడ్డి జిల్లా పిఎస్ హెచ్ఎం పోస్టుకు బీఈడీ, బిఈడి సమాన అర్హతగా పరిగణించాలి

ప్రాథమిక పాఠశాలలో రేషనలైజేషన్ నిబంధనలు మార్చాలి

టి పి టి ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతల లింగం, చింతల శ్రీనివాస్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 9 (అఖండ భూమి న్యూస్):** టి పి టి ఎఫ్ కామారెడ్డి జిల్లా కమిటీ సమావేశం బుధవారం వశిష్ఠ డిగ్రీ కాలేజీలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చింతల లింగం మాట్లాడుతూ ప్రభుత్వం ఇదివరకే ప్రకటించిన 10 వేల పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయ పోస్టు ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం ప్రకటించిన పదివేల పోస్టులు ఇంతవరకు మంజూరు చేయలేదని, వాటిని వెంటనే మంజూరు చేసి ప్రాథమిక పాఠశాలను అభివృద్ధి చేయాలని, ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా పాఠశాలలను తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలో విద్య బాగుంటేనే విద్యా రంగం అభివృద్ధి చెందుతుందని, ప్రాథమిక స్థాయిని నిర్లక్ష్యం చేయడం వల్లనే ప్రభుత్వ విద్యా వ్యవస్థ తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటుందని అన్నారు. దీంతోపాటు బిఈడి అర్హత కలిగిన ఎస్జిటి ఉపాధ్యాయులకు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పోస్టు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ప్రాథమిక పాఠశాల లో రెగ్యులరైజేషన్ పేరుతో ప్రాథమిక పాఠశాలను మూసివేసే కుట్ర జరుగుతుందని, 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించడం వల్ల విద్యార్థుల అభ్యసన తీవ్రంగా నష్టపోతుందని అందువల్ల ప్రభుత్వం 20 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించాలన్నారు. 20 నుంచి 40 మంది విద్యార్థులు ఉంటే ముగ్గురు ఉపాధ్యాయులను 40 విద్యార్థుల పైన ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా నిబంధనలను సవరించాలని వారు పేర్కొన్నారూ. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టి వాసు,లక్ష్మి నరేందర్, విజయ శ్రీ, నాగభూషణం ఫెడరేషన్ సీనియర్ నాయకులు రామ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి

– సిపిఐఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 9 (అఖండ భూమి న్యూస్):** టి యు సి ఐ సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ ఎదుట ధర్నా నిర్వహించి పాత బస్టాండ్ వరకి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టి యు సి ఐ జిల్లా కార్యదర్శి రమేష్ అధ్యక్షత వహించగా ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక కార్మిక రైతాంగ వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులకు ఉరితాలుగా తయారవుతున్నటువంటి పరిస్థితి నేడు నెలకొంది అన్నారు. కార్మికులకు అనుకూలంగా ఉన్నటువంటి చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్న ఈ స్థితిలో నేడు దేశ వ్యాప్తంగా సార్వత్రిక



సమ్మె జరుగుతుందన్నారు. ఈ సమ్మెలో అసంఘటిత రంగంలో పని చేస్తే హమాలీలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేయాలని పిలుపులు ఇవ్వడం జరిగింది. ఇప్పటికీ 10 గంటలు పని చేయాలని జీవో తీసుకురావడం అంటే కార్మికుల్ని బానిసలు చేయడం తప్ప మరొకటి కాదు, చికాగో అమరవీరుల రక్తతర్పణ తోని సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని రద్దుచేస్తూ 10:00 పని చేయాలని జీవో తీసుకురావడం చాలా దుర్మార్గమైనది, ఇప్పటికైనా కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు కార్మికుల స్థితిగతులు ఆలోచించి ఇచ్చినటువంటి జీవోను తక్షణమే రద్దు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారన్నారు. మోడీ విధానాలను దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సమ్మెలో బుధవారం పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ ప్రకాష్ , జిల్లా సహాయ కార్యదర్శి అనిస్, పార్టీ నాయకులు పరమేష్, ఎస్ కిషోర్, బి కిషోర్, లక్ష్మీనారాయణ, లింబాద్రి, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు జి సురేష్, జిల్లా నాయకులు సాయికుమార్, గ్రామపంచాయతీ కార్మికులు తదితర కార్మిక రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కొత్తగా సబ్ స్టేషన్ లు మంజూరు



– సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 9 (అఖండ భూమి న్యూస్): వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కొత్తగా కామారెడ్డి సర్కిల్ పరిధిలో సబ్ స్టేషన్ లు మంజూరు అయ్యాయని వాటి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయాని కామారెడ్డి సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1) చిట్యాల, తాడ్వాయి మండలం ,2) మహమ్మద్ నగర్, నిజాంసాగర్ మండలం, 3) బొర్లం, బాన్సువాడ మండలం, అందులో 2 సబ్స్టేషన్ ( చిట్యాల, మహమ్మద్ నగర్) పనులు ముమ్మరంగా జరుగుతున్నవి, ఒక సబ్స్టేషన్ (బోర్లాం) టెండర్ ప్రాసెస్ లో ఉందని కామారెడ్డి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఎన్. శ్రావణ్ కుమార్ బుధవారం తెలిపారు. డిమాండ్ కు అనుగుణంగా అవసరం ఉన్న మేరకు కొత్తగా సబ్ స్టేషన్ లు నిర్మిస్తున్నామని, భవిష్యత్తులో ఎటువంటి లోవోల్టేజ్ సమస్య ఉండదని. సమర్థవంతంగా విద్యుత్ పంపిణీ మరింత మెరుగుపడుతుందని వివరించారు . మౌలిక వసతుల అభివృద్ధికి అనుగుణంగా కొత్తసబ్ స్టేషన్ ల రాకతో రైతులకు, వినియోగదారులకు అంతరాయాలు తగ్గుతాయని స్పష్టం చేశారు . పొడవాటి ఫీడర్లు ఉండవని , ఫీడర్ నష్టాలు తగ్గుతాయని తెలిపారు . ఉన్న సబ్ స్టేషన్ల పై లోడ్ భారం తగ్గుతుందని, తద్వారా మెరుగైన, నిరంతరాయ సరఫరా అందించగలుగుతామని చెప్పారు . నిరంతరం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను తీర్చడానికి, ఈ నూతన సబ్ స్టేషన్ లు భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఈ నూతన సబ్ స్టేషన్ ల వలన, నూతన వ్యవసాయ కనెక్షన్ లు త్వరిత గతిన మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని తెలియచేశారు. సాగు, గృహ, వాణిజ్య అవసరాల కోసం, వినియోగదారులకు ఆర్థికంగా పరిపుష్టం కావడానికి కొత్త సబ్ స్టేషన్ లు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు. ఇందులో ఎస్ సి ఏ డి ఏ అనుసంధానం వంటి ఆధునిక సాంకేతికతను అమలు చేయడం జరుగుతుందని , రియల్ టైం ఫీడర్ మానిటర్ ఉంటుందని , విద్యుత్ సంబంధిత పూర్తి సమాచారం తెలుసుకునే వీలుంటుందని అన్నారు .

# గురువులతో ఆశీర్వాదం తీసుకున్నప్పుడే జన్మ సార్థకత ఉంటుంది

**రంగారెడ్డి జూలై 9 (అఖండ భూమి న్యూస్):** పెద్దలను పూజించే రోజును గురు పౌర్ణమి లేదా వ్యాస పౌర్ణమి అని పిలుస్తారు. హిందువులు ప్రతి సంవత్సరం ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున గురుపౌర్ణమి జరుపుకుంటారు. ఈ రోజున గురుపూజోత్సవం జరిపి గురువులకు కానుకలు బహుమతులు సమర్పించి వారిని సత్కరించి వారి ఆశీర్వాదములు తీసుకొంటారు. తమ జీవితానికి మార్గనిర్దేశం చేసి, ముక్తి వైపు నడిపించివందుకు ప్రతిఫలంగా ఇలా చేస్తారు. గురువుల పట్ల ఇదే గౌరవం అన్నివేళలా పాటిస్తున్నప్పటికీ ఈ రోజు వ్యాసమహాముని పుట్టిన రోజు కాబట్టి ఈ రోజుకంత ప్రాధాన్యత ఉంది. ఈ రోజున చాలామంది ప్రజలు రోజు పొడవునా ఉపవాసం ఉంటారు. సూర్యోదయం వేళ ఉపవాసం ఆరంభించి, చంద్రోదయం వేళకు ఉపవాసం ముగిస్తారు. చంద్రోదయాన్ని చూసిన తర్వాత లేదా సాయంత్రం పూజలు ముగిసిన తర్వాత ఉపవాసకులు ఆహారం స్వీకరిస్తారు. శిష్యుడు గురువు దగ్గర ఆశీర్వచనాలు తీసుకుంటున్న దృశ్యం గురువు విశిష్టత గురువు అంటే ఆధ్యాత్మిక జ్ఞానాన్ని బోధించేవాడు. చాలామంది హిందువులు తమ గురువులతో జీవితాంతం అనుబంధం ఏర్పరుచుకుని ఉంటారు. ఇది కుటుంబ సంబంధం కూడా కావచ్చు. తర తరాలకూ కొనసాగవచ్చు. హిందూ మతంలో గురువును భగవంతునికి భక్తునికి మధ్య సంధాన కర్తగా భావిస్తుంటారు. వేదవ్యాసుని మానవజాతి కంతటికీ మంచి ఆధ్యాత్మిక వారసత్వాన్ని మిగిల్చి వెళ్ళాడు కాబట్టి ఆయన్ను మానవాళికంతటికీ గురువుగా భావిస్తుంటారు. వేదవ్యాసుని పూర్వనామం కృష్ణ ద్వైపాయనుడు. వేదకాలపు సంస్కృతినంతా నాలుగు వేదాల్లో ఆయన సంకలనం చేసిన తరువాత ఆయన్ను వేదవ్యాసుడిగా పిలవడం ప్రారంభించారు. దక్షిణ భారతదేశంలో కొన్ని ప్రాంతాల్లో పూర్ణిమ వ్రతాన్ని ఆదిశక్తి పేరిట ఆచరిస్తూంటారు. ఈ పర్వదినం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పూర్ణిమ నాడే కొంతమంది సత్యనారాయణ వ్రతాన్ని లేదా పూజను నిర్వహిస్తుంటారు. షిరిడీ సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు ఈరోజు మొదలుకొని 3 రోజులు నిర్వహిస్తారు. ఆర్.యస్.యస్. సంస్థాగత స్థాయిలో అధికారికంగా జరుపుకునే ఆరు పండుగలలో ఇది ఒకటి. ఇతర ఐదు పండుగలు హిందూ సామ్రాజ్య దినోత్సవం, మకర సంక్రాంతి, దశమి, ఉగాది, రక్షాబంధన్ మహోత్సవ్ గా ఉన్నాయి.



# మహిళా సంఘాలకు తెలంగాణ సర్కార్ చేయూత...





మహిళలలు సద్వినియోగం చేసుకోవాలి..

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్

**హైదరాబాద్ జూలై 9 (అఖండ భూమి న్యూస్):** మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి తమ కాళ్లపై తాము నిలబడి పదిమందికి రుణాలు ఇచ్చి రుణ దాతగా ముందుకు సాగాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు, ఆర్థిక సహాయం స్వయం సహాయక సంఘాలకు రుణాల రూపంలో నిధుల మంజూరు,విద్య శిక్షణ %-% వ్యాపారాలు, స్వావలంబన కోసం స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్‌లు,ఉద్యోగ అవకాశాలు %-% ప్రభుత్వ పథకాల ద్వారా ఉద్యోగాలు లేదా స్వంత వ్యాపారాల ప్రోత్సాహం,సమ్మేళనాలు, అవగాహన కార్యక్రమాలు హక్కులు, ఆరోగ్యం, స్వేచ్ఛ వంటి అంశాలపై సెమినార్లు,పథకాలు %-% స్త్రీనిధి, మిషన్ భాగీరథ, మిషన్ కాకతీయ, ఐకేపీ, ఆదర్శ గ్రామాలు లాంటి పథకాల ద్వారా అందిస్తుందని అన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని,గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక,సామాజిక స్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తోందని అన్నారు. స్త్రీనిధి సహకార బ్యాంకు ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాలకు రుణాలు అందిస్తున్నదని,స్వావలంబన కోసం శిక్షణా కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయి. ఐకేపీ (ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) ద్వారా గ్రామీణ మహిళలు సంఘటితంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు.మహిళలు ఒకతే కాకుండా ఒకరినొకరు ప్రోత్సహిస్తూ,సమాజాన్ని మారుస్తూ ముందుకు సాగుతున్నారు.తెలంగాణ ప్రభుత్వం మహిళల పట్ల చూపుతున్న కట్టుబాటుకు మనం ధన్యవాదాలు తెలిపారు .మహిళలు అందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని,మరింత ముందుకు వెళ్లాలని,అభివృద్ధిలో భాగస్వాములవలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్,ప్రభాకర్,సాదిక్,కార్తీక్ గౌడ్,కృష్ణ,లక్ష్మణ్,నరేష్,సర్దార్,రెహమాన్,శివ,హనీఫ్,మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణలో పోలీస్ శాఖలో భారీగా బదిలీలు

నిరుద్యోగులకు మంచి అవకాశం...

**రంగారెడ్డి జూలై 9 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణలో అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పలువురు ఐఏఎస్, ఐపీఎస్ సహా సీఐలను బదిలీ చేసి సర్కార్ ఇప్పుడు పోలీస్ శాఖలో మరికొన్ని బదిలీలకు శ్రీకారం చుట్టింది,ఎస్పీ ( నాన్ కేడర్ ) ఆఫీసర్లను బదిలీ చేస్తూ హోం శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ రవిగుప్తా ఉత్తర్వులను జారీ చేశారు. 13 మంది అధికారులను బదిలీ చేశారు. ఇంటిలిజెన్స్ విభాగంలో ముగ్గురు ఎస్పీ స్థాయి అధికారులు బదిలీ అయ్యారు. హైదరాబాద్ సిటి ట్రాఫిక్ డీసీపీ ఎన్ అశోక్ కుమార్ ను హైడ్రా విభాగానికి బదిలీ చేశారు. ఇంటెలిజెన్స్‌లో అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్న జి. వెంకటేశ్వర బాబును ఎక్సైజ్ శాఖకు బదిలీ చేశారు. సీఐడీలో అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్న జి. బాలస్వామిని డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కామారెడ్డిలో అడ్మిన్ అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్న కోట్ల నర్సింహారెడ్డిని సీఐడీ అడిషనల్ ఎస్పీగా, నాగర్‌కర్నూల్‌లో అడ్మిన్ అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్న జీ.హెచ్. రామేశ్వర్‌ను రాచకొండ క్రైమ్స్ అడిషనల్ డీసీపీగా బదిలీ చేశారు. హైదరాబాద్ సిటీ సౌత్ వెస్ట్ జోన్ అడిషనల్ డీసీపీగా, కోట్ల వెంకట్?రెడ్డిని టీజీ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ అడిషనల్ ఎస్పీగా, జి.బిక్షం రెడ్డిని సీఐడీ అడిషనల్ఎస్పీగా బదిలీ చేశారు. తెలంగాణలో అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పలువురు ఐఏఎస్, ఐపీఎస్ సహా సీఐలను బదిలీ చేసి సర్కార్ ఇప్పుడు పోలీస్ శాఖలో మరికొన్ని బదిలీలకు శ్రీకారం చుట్టింది. ఎస్పీ ( నాన్ కేడర్ ) ఆఫీసర్లను బదిలీ చేస్తూ హోం శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ రవిగుప్తా ఉత్తర్వులను జారీ చేశారు. 13 మంది అధికారులను బదిలీ చేశారు. ఇంటిలిజెన్స్ విభాగంలో ముగ్గురు ఎస్పీ స్థాయి అధికారులు బదిలీ అయ్యారు. హైదరాబాద్ సిటి ట్రాఫిక్ డీసీపీ ఎన్ అశోక్ కుమార్ ను హైడ్రా విభాగానికి బదిలీ చేశారు. ఇంటెలిజెన్స్‌లో అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్న జి. వెంకటేశ్వర బాబును ఎక్సైజ్ శాఖకు బదిలీ చేశారు. సీఐడీలో అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్న జి. బాలస్వామిని డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కామారెడ్డిలో అడ్మిన్ అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్న కోట్ల నర్సింహారెడ్డిని సీఐడీ అడిషనల్ ఎస్పీగా, నాగర్‌కర్నూల్‌లో అడ్మిన్ అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్న జీ.హెచ్. రామేశ్వర్‌ను రాచకొండ క్రైమ్స్ అడిషనల్ డీసీపీగా బదిలీ చేశారు. హైదరాబాద్ సిటీ సౌత్ వెస్ట్ జోన్ అడిషనల్ డీసీపీగా, కోట్ల వెంకట్?రెడ్డిని టీజీ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ అడిషనల్ ఎస్పీగా, జి.బిక్షం రెడ్డిని సీఐడీ అడిషనల్ఎస్పీగా బదిలీ చేశారు.




## మాజీ మంత్రి బాల్కొండ శాసనసభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి పలు కార్యక్రమంలో పాల్గొన్నారు





**బాల్కొండ నియోజకవర్గం జూలై 9 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలం పెద్దమ్మ కుడి తండా నూతన గ్రామ పంచాయతీ భవనానికి ఈరోజు ప్రారంభం చేయడం జరిగింది పంచాయతీరాజ్ శాఖ నిధులతో నిర్మించిన భవనం గతంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మంజూరు చేసిన 20 లక్షలు రూపాయలు మంజూరి చేయడంతో పంచాయతీ భవనం నిర్మించుకున్నామని ఆ గ్రామ వాసులు శాసనసభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు కొన్ని సంవత్సరాల కల ఇప్పుడు నెరవేరిందని ఆ గ్రామ ఎస్టీ వాసులు ఎమ్మెల్యే గారికి ఎప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో భీంగల్ ఎంపీడీవో సంతోష్ కుమార్ ఎంపీ ఓ మహమ్మద్ జావిద్ స్పెషల్ ఆఫీసర్ మేడం పంచాయతీ శాఖ అధికారులు ఇరిగేషన్ అధికారులు టిఆర్ఎస్ నాయకులు అదే కార్యక్రమంలో %వీ ా ాా% ప్రశాంత్ రెడ్డి బిల్డింగ్ అవర్ణాలు చెట్టు మీ నాటి చెట్లు పర్యవరానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు

## పోలీస్ శాఖ కార్యాలయం కమ్మర్ పెల్లి తనకి చేపట్టిన ఎసిపి జే వెంకటేశ్వర్ రెడ్డి





**బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పెల్లి మండల్ జూలై 9 (అఖండ భూమి న్యూస్):** కమ్మరపల్లి, మండల కేంద్రంలో ఉన్న పోలీస్ టౌన్ కి తనిఖీ నిర్వహించిన జే వెంకటేశ్వర రెడ్డి ఆర్మూర్ ఏసిపి గారి పోలీస్ స్టేషన్ తనిఖీ నిర్వహించారు ఈరోజు ఆర్మూర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ %జీ%.వెంకటేశ్వర రెడ్డి , కమ్మరపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు స్టేషన్ సిబ్బందితో పరేడ్ నిర్వహించారు. తర్వాత స్టేషన్‌లో ఉన్న రికార్డులు, కేసు డైరీలు, నిత్య కార్యకలాపాల నమోదులులిలి తదితరాలను పరిశీలించారు. నేరాల నియంత్రణకు అవసరమైన చర్యలపై వివరణాత్మకంగా సిబ్బందికి సూచనలు మరియు మార్గదర్శకాలు అందించారు. శ్రద్ధతో విధులను నిర్వహించాలని, ప్రజలతో సౌమ్యంగా వ్యవహరించాలన్నదితో పాటు, గ్రామాలలో నిఘా పెంచి నేరాల నివారణలిలికు కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భీమ్గల్ %జ×% శ్రీ. పొన్నం సత్యనారాయణ గారు మరియు %ూ×% శ్రీ. %+%. అనిల్ రెడ్డి గారు మరియు పోలీస్ స్టేషన్‌కి చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నన్నారు.

## ప్రభుత్వ రంగ బ్యాంకులను, ఇన్సూరెన్స్ కంపెనీలను బలోపేతం చేయాలి

– అధ్యక్ష, కార్యదర్శులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 9 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ రంగ బ్యాంకులను, ఇన్సూరెన్స్ కంపెనీలను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఒక రోజు ధర్నా కార్యక్రమం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయం ( బ్రాంచ్ ) ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు ,కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. భారతీయ జీవిత బీమా సంస్థలో పెరుగుతున్న పదవీ విరమణలకు అనుగుణంగా నూతన ఉద్యోగాలు కల్పించకుండా కాలయాపన చేస్తున్నారని. ఆవేదన వ్యక్తం చేశారు.1996 బ్యాచ్ ద్వారా ఎంపిక కాబడి, గవర్నమెంట్ అడ్మినిస్ట్రేషన్ జాప్యం వలన 2012-2013లో జాయిన్ అయిన ఎంప్లాయిస్ కీ పెన్షన్ మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో జిఎస్టిని పూర్తిగా రద్దు చేయాలని పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి విన్నపించిన నేటికీ ఆ కోరికను నెరవేర్చకుండా ప్రజలపై పేన్ను భారాన్ని మోపుతున్న ఈ పాలకులను గద్దెనింపాలనీ డిమాండ్ చేశారు. ఎన్పీఎస్ ని తీసేసి అందరికీ ఓల్డ్ పెన్షన్ ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఐసీఈయూ కార్మికులకు మద్దతుగా సిఐటియు రాష్ట్ర జిల్లా నాయకులు ,లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ ఫెడరేషన్ నాయకులు నారాయణరావు, పెన్షనర్ అసోసియేషన్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అశ్విని రెడ్డి ఆసుపత్రిలో ఉపాధ్యాయులకు మానవత్వంగా సేవలు అందిస్తున్న ఏకైక హాస్పిటల్



**బాల్కొండ నియోజకవర్గం జూలై 9 (అఖండ భూమి న్యూస్):** ప్రైవేటు, ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం ఉచిత ఓపి మరియు అడ్మిషన్, ల్యాబ్ లలో డిస్కౌంట్ ఇస్తున్న పథకాన్ని తీసుకొచ్చిన అశ్విని రెడ్డి ఆసుపత్రి యాజమాన్యం నవీన్ దంపతులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది... జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ గారు మాట్లాడుతూ ముఖ్యంగా ఈ పథకం ప్రైవేటు ఉపాధ్యాయులకు చాలా ఎంతో ఉపయోగకరమైన పథకమని వారికి ప్రత్యేక1 ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.... ఈ కార్యక్రమంలో తపస్ పూర్వ అధ్యక్షులు గంగాధర్ గారు మరియు ఉపాధ్యాయ బృందం ఈ ఒక్క అవకాశం ఉపాధ్యాయులు వినియోగించుకోవాలని ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్య సంఘ నేతలు పాల్గొన్నారు....

## స్వయం సంఘాల గ్రూపులలో మహిళలు తోటి మహిళలపై వివక్ష లేకుండా అందరిని నమోదు చేసుకోవాలి



**రంగారెడ్డి జూలై 9 (అఖండ భూమి న్యూస్):** ప్రగతిశీల మహిళా మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వయం సహాయక సంఘాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అందరూ సభ్యులుగా పేరు నమోదు చేసుకొని అందులో అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి, కార్యవర్గాన్ని ఎన్నుకొని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు, ప్రతి సంఘములో 12 మంది గ్రూపుగా ఏర్పాటు చేసిన వారికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తామని సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన కోరారు, ముఖ్యంగా శేర్లింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రగతిశీల మహిళా మండలి, స్వయం సహాయక సభ్యులు ఆయన ఆదేశాల మేరకు నడుచుకునేందుకు సిద్ధమైనట్లు తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపబడి రిజిస్ట్రేషన్ చేసినా మహిళా సంఘాలలో ఉంటే మహిళల డబ్బుకు భద్రత ఉంటుందని సీఎం పేర్కొన్నారు,ప్రగతిశీల మహిళా మండలి ( రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు కలిగినది) అధ్యక్షురాలు లలితమ్మను సెల్ నెంబర్ 9515137497.. సంప్రదించాలని కోరారు

# సింగరేణి రికార్డు లాభాలు



సింగరేణి సంస్థ లాభాల్లో దూసుకెళుతున్నది. అద్భుతమైన ప్రదర్శనను కనబరుస్తూ ఈ ఏడాది మొదటి అర్ధభాగంలోనే అధనంగా వెయ్యికోట్లకు పైగా లాభాలు గడించినట్టు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం తెలిపారు. ఏప్రిల్ నుంచి అక్టోబర్ మధ్యకాలానికిగాను పన్ను చెల్లింపులకు ముందు రూ. 4 వేల కోట్ల స్థూల లాభాన్ని ఆర్జించినట్టు పేర్కొన్నారు. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.2,932 కోట్లతో పోలిస్తే 36 శాతం అధికమని చెప్పారు. అలాగే గడిచిన ఆరు నెలల్లో బొగ్గు అమ్మకాల ద్వారా రూ.17,152 కోట్లు, విద్యుత్తు విక్రయాల ద్వారా రూ.2,286 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

## నిన్నటి వరకు ఆ కంపెనీలో నెల జీతగాళ్లు- నేటి నుంచి కోటీశ్వరులు- ఎలా అంటే?




దలాల్ స్ట్రీట్?లో స్విగ్గీ గ్రాండ్ ఎంట్రీ – ఏకంగా 500 మందిని కోటీశ్వరులను చేసిన ప్రముఖ ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ సంస్థ స్విగ్గీ దలాల్ స్ట్రీట్?లో గ్రాండ్?గా ఎంట్రీ ఇచ్చింది. అంతేకాదు దాదాపు 500 మంది స్విగ్గీ ఉద్యోగులను ఏకంగా కోటీశ్వరులను చేసింది. ఇలా కరోడ్ పతి అయిన వారిలో ప్రస్తుతం స్విగ్గీలో పనిచేస్తున్న ఉద్యోగులతోపాటు, మాజీలు కూడా ఉన్నారు. స్విగ్గీ తమ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా 'ఎంప్లాయీస్? స్టాక్ ఆప్షన్ ప్లాన్?' తీసుకువచ్చింది. దీని మొత్తం విలువ రూ.9,000 కోట్లుగా ఉంది. దీనిలో స్విగ్గీలో పనిచేస్తున్న దాదాపు 5000 మంది సిబ్బందికి వాటాలు ఉన్నాయి. స్విగ్గీ ఐపీఓ ఇష్యూ ధర రూ.371 – రూ.390గా ఉంది. కానీ బుధవారం ఎన్?ఎస్?ఈలో స్విగ్గీ షేర్లు ఇష్యూ ధర రూ.390 కంటే, దాదాపు 8 శాతం ప్రీమియంతో లిస్ట్ అయ్యాయి. అంటే సిగ్గీ షేర్లు మార్కెట్లో రూ.420 వద్ద లిస్ట్ అయ్యాయి. అలాగే బీఎస్?ఈలో స్విగ్గీ ఇష్యూ ధర కంటే 5.64 శాతం ఎగబాకి రూ.412 వద్ద లిస్ట్ అయ్యింది. తరువాత ఆ లాభం 7.67 శాతం పెరిగి రూ.419.95కు చేరింది. దీనితో తమ ఉద్యోగుల షేర్లు విలువ అమాంతం పెరిగింది. దీనితో దాదాపు 500 మంది ఉద్యోగుల దగ్గర ఉన్న షేర్ల విలువ రూ.2 కోట్ల వరకు పెరిగింది. అంతేకాదు ఈ బంపర్ లిస్టింగ్? ద్వారా 5000 మంది స్విగ్గీ ఉద్యోగుల వద్ద షేర్ల విలువ ఏకంగా రూ.9,000 కోట్లకు పెరిగింది.

### ఐపీఓ డీటైల్స్ ఇవే!

స్విగ్గీ ఐపీఓ సబ్?స్క్రిప్షన్ నవంబర్ 8న ముగిసింది. షేర్ ధరల శ్రేణిని రూ.371–390గా కంపెనీ నిర్ణయించింది. ఇందులో తాజా షేర్ల జారీ ద్వారా రూ.4,499 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.6,828 కోట్లు సమీకరించింది. వాస్తవానికి రూ.11,327 కోట్ల విలువైన ఈ ఐపీఓ మొత్తం 3.599 రెట్ల వరకు సబ్?స్క్రిప్షన్ పొందింది. 16 కోట్ల షేర్లకు గానూ 57.53 కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 6.02 రెట్లు సబ్?స్క్రైబ్ అవ్వగా, రిటైల్ ఇన్వెస్టర్లు 1.14 రెట్ల వరకు సబ్?స్క్రైబ్? చేశారు. ఇక నాన్ ఇన్‌స్టిట్యూషనల్ కోటా 41 శాతం మాత్రమే సబ్?స్క్రిప్షన్ అందుకుంది. కాగా స్విగ్గీ ఇప్పటికే రూ.5,085 కోట్లను యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి సమీకరించింది. స్విగ్గీ ఈ ఇష్యూ ద్వారా వచ్చిన ఆదాయాన్ని టెక్నాలజీ, క్లౌడ్? ఇన్?ఫ్రాస్ట్రక్చర్?లో పెట్టుబడులకు, బ్రాండ్ మార్కెటింగ్?, బిజినెస్ ప్రమోషన్ సహా రుణ చెల్లింపులకు ఉపయోగించనుంది.

## హెూండా థర్డ్ జనరేషన్ అమేజ్?లో అదిరిపోయే ఫీచర్స్! తెలిస్తే షాకవ్వాల్సిందే! లాంఛ్ ఎప్పుడంటే?




భారత్ మార్కెట్లోకి హెూండా అమేజ్? థర్డ్ జనరేషన్! ఫీచర్స్, స్పెసిఫికేషన్స్ ఇవే! ప్రముఖ కార్ల తయారీ సంస్థ హెూండా భారత్ మార్కెట్లోకి థర్డ్ జనరేషన్ అమేజ్ కారును లాంఛ్? చేసేందుకు ఇప్పటికే ముహూర్తం ఖరారు చేసింది. థాయిలాండ్?లోని హెూండా ఆర్ అండ్ డీ ఆసియా పసిఫిక్ సెంటర్‌లో డిజైన్ చేసిన 2024 అమేజ్ కారును డిసెంబర్ 4న మార్కెట్?లోకి విడుదల చేయనుంది. అయితే కొత్త జెనరేషన్? కారులో హెూండా పలుమార్పులు చేసినట్లు, ముఖ్యంగా అధునాతన ఫీచర్స్?ను పొందుపరిచినట్లు సమాచారం. అవేంటంటే? థర్డ్ జనరేషన్ హెూండా అమేజ్ మోడల్?లో ఎల్ఈడీ హెడ్ లైట్లతోపాటు రీ డిజైన్డ్ గ్రిల్?, జడ్–షేప్డ్ ఎల్ఈడీ టెయిల్ లైట్స్, న్యూ అల్లాయ్ వీల్స్, రీ డిజైన్డ్ డాష్ బోర్డ్, స్లీక్ ఎయిర్ వెంట్స్, న్యూ ఫ్రీ స్టాండింగ్ టచ్ స్క్రీన్? ఇన్ఫోటైన్?మెంట్ సిస్టమ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, వైర్ లెస్ ఛార్జర్, క్రూయిజ్ కంట్రోల్?తోపాటు సేఫ్టీ కోసం సిక్స్ ఎయిర్ బ్యాగ్స్ ఉంటాయని తెలుస్తోంది. హెూండా అమేజ్ కారు 1.2 లీటర్ల 4 సిలిండర్ ఎస్ఓహెచ్?సీ ఐ–వీటెక్ పెట్రోల్ ఇంజిన్ (90 పీఎస్ పవర్?, 110 ఎన్ఎం టార్క్)తో అందుబాటులోకి రాబోతుందని సమాచారం. ఈ కారులో 360–డిగ్రీ సరౌండ్ వ్యూ కెమెరా? ఉంటుందని తెలుస్తోంది. కారు క్యాబిన్ నలుపు, లేత గోధుమరంగు రంగులో, సీట్స్? ఇంటీరియర్ థీమ్‌కు అనుగుణంగా ఉంటాయని సమాచారం. పాత మోడల్ హెూండా అమేజ్ కారు ధర రూ.7.19 లక్షల (ఎక్స్–షోరూమ్) నుంచి రూ.9.95 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు ఉంది. న్యూ హెూండా అమేజ్ ధర బహుశా రూ.7.25 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.10.10 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు పలుకుతుందని అంచనా. హెూండా తన ఫస్ట్ జనరేషన్ అమేజ్ కారును 2013లో, సెకండ్ జనరేషన్?ను 2018లో మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఇప్పుడు తీసుకొస్తున్న థర్ట్ జనరేషన్? అమేజ్? మోడల్? – మారుతి సుజుకి న్యూ డిజైర్, హ్యుందాయ్ ఆరా, టాటా టిగోర్ మోడల్ కార్లతో కచ్చితంగా పోటీ పడే అవకాశం ఉంది.

## మాచారెడ్డి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 9 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి పోలీస్ స్టేషన్ ను బుధవారం కామారెడ్డి అదనపు ఎస్పి చైతన్య రెడ్డి పోలీస్ స్టేషన్లో సందర్శించారు. మాచారెడ్డి పోలీస్ స్టేషన్లోని ఆయా గ్రామాల చెందిన కేసులపై ఆరా తీశారు కేసులపై ఆరా తీశారు. పెండింగ్ పైల రికార్డులను తనిఖీ చేశారు. మాచారెడ్డి మండలంలో ఆయా గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ సిబ్బంది ప్రణాళికతో కాపాడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మండలం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె విజయవంతం




### కామారెడ్డిలో ర్యాలీ అనంతరం మున్సిపల్ ముందు బహిరంగ సభ..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 9 (అఖండ భూమి న్యూస్):** కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించి అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. లిఈ సభకి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ హాజరై మాట్లాడుతూ. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దాన్లో భాగంగానే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో కార్మికులను ఉద్యోగులను ప్రభుత్వానికి యాజమాన్యానికి బానిసలుగా మార్చేందుకు ఈ కోడ్ లను తెచ్చారని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు రోజువారి పని దినం 12 గంటలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని అదే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చి రోజు పది గంటలు కార్మికులతో పని చేయించాలని చూస్తున్నారని పూర్తిగా కార్మికుల హక్కులు కాలరాయటమే అని అన్నారు. వెంటనే 8 గంటల పని దినాన్ని కార్మికులకు కొనసాగించాలని అదేవిధంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాంకింగ్ రైల్వేస్ ఎల్ఐసి లను కార్పొరేట్ శక్తులకు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ కె చంద్రశేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు రాజనర్సు, దీవెన, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాబాయ్, ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి రాజశ్రీ, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాల నర్సు,, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కిష్ట గౌడ్, బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యం చంద్రమౌళి, మెడికల్ రిప్స్ నాయకులు రవీంద్రాచారి, ప్రేమ్ పెన్షనర్స్ అసోసియేషన్ విజయరామరాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# మీ హెూమ్ రెనోవేషన్? కోసం లోన్? కావాలా? ఇలా చేస్తే చాలు - తక్కువ వడ్డీతో రుణం గ్యారెంటీ



మీ పాత ఇంటిని రినోవేషన్ చేయించాలా? ఇందుకోసం బ్యాంక్? లోన్ కావాలా? ఈ సింపుల్ టిప్స్ మీ కోసమే! చాలా మంది తమ పాత ఇంటిని సరికొత్తగా తీర్చిదిద్దుకోవాలని అనుకుంటారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో అది అంత ఈజీ వ్యవహారం కాదు. హెూమ్ రెనోవేషన్?కు చాలా పెద్దమొత్తంలో డబ్బులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం హెూం రినోవేషన్ లోన్‌ను తీసుకుంటే బెటర్. ఈ లోన్‌ను తీసుకునేటప్పుడు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**ఇంటి విలువకు రెక్కలు**

కొత్త ఇంటిని నిర్మించడానికి, పాత ఇంటికి రినోవేషన్ చేయించడానికి మధ్య చాలా తేడా ఉంది. కొత్త ఇల్లు కట్టడానికి ఎంత ఖర్చవుతుందో మనం ముందే అంచనా వేయొచ్చు. కానీ పాత ఇంటి పునరుద్ధరణ ఖర్చును ముందే అంచనా వేయలేం. పాత ఇంటి అసలు నిర్మాణం దెబ్బతినకుండా దాన్ని జాగ్రత్తగా పునరుద్ధరించాల్సి ఉంటుంది. రిస్క్ తీసుకొని మనం పాత ఇంటిని పునరుద్ధరిస్తే, కచ్చితంగా దాని మార్కెట్ విలువ పెరుగుతుంది. అందుకే హెూం రినోవేషన్ వల్ల ఆ ఇంటి యజమానులకు లాభమే తప్ప నష్టం కలగదు.

**మరమ్మతు ఖర్చులకు చెల్లు**

ఇంటిని రినోవేషన్ చేయిస్తే యజమానికి ప్రతి సంవత్సరం చాలా మరమ్మతు ఖర్చులు మిగిలిపోతాయి. పాత ఇంటికి పదేపదే మరమ్మతులు చేయించాల్సి వస్తుంటే, తప్పకుండా హెూం రినోవేషన్‌కు మొగ్గుచూపడం బెటర్. రినోవేషన్ చేయించే క్రమంలో ఇంటిలో వాస్తుపరమైన మార్పులు చేసుకోవచ్చు. అదనంగా గదులు నిర్మించుకోవచ్చు. కొత్త అవసరాలకు అనుగుణంగా ఇంట్లో మార్పులు చేయొచ్చు. ఇవన్నీ కలిసి రినోవేషన్ తర్వాత ఇంటి విలువను పెంచుతాయి.

**వడ్డీరేటు, రీపేమెంట్**

ఇంటి రినోవేషన్ లోన్‌ను బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకోవచ్చు. సాధారణ హెూం లోన్ వడ్డీ రేట్లే ఈ లోన్‌కు కూడా వర్తిస్తాయి. ఫ్లోటింగ్ వడ్డీరేటు లేదా నిర్దిష్ట కాల స్థిర వడ్డీరేటుల్లో ఏదైనా ఒకదాన్ని మనం ఎంపిక చేసుకోవాలి. ఇంటి ప్రస్తుత మార్కెట్ ధరపై ప్రతిపాదిత సీలింగ్‌కు లోబడి రినోవేషన్ వ్యయ అంచనాలో 100 శాతం దాకా లోన్ చేస్తారు. క్రెడిట్ స్కోరు బాగా ఉన్నవారికి వడ్డీరేటు తక్కువగా ఉంటుంది. మెటీరియల్స్, లేబర్ ఖర్చులు, కాంట్రాక్టర్ ఫీజుల వంటి రినోవేషన్ ఖర్చుల కోసం ఈ ఫండ్స్‌ను వాడాలి. ఈ లోన్ రీపేమెంట్ రూల్స్ సరళతరంగానే ఉంటాయి. హెూం రినోవేషన్ లోన్‌కు వ్యక్తిగతంగా లేదా ఉమ్మడిగా కూడా దరఖాస్తు చేయొచ్చు. లోన్ కాలవ్యవధి 15 సంవత్సరాల వరకు ఉంటుంది. రుణం తీసుకునే సమయంలో మీ వయసు, ఇంటి వయసు, మీ ఆదాయం మొదలైన వాటి ఆధారంగా రుణ కాలవ్యవధిని నిర్ణయిస్తారు.

**ఆర్థిక పరిస్థితిపై అంచనాకు వచ్చాకే**

మీ ఆర్థిక పరిస్థితి, అవసరాలకు సరిపోయేలా ఉండే హెూం రినోవేషన్ లోన్‌ను ఎంచుకోవాలి. ప్రతినెలా ఎంతమేర ఈఎంఐ చెల్లించగలరు? అనే దానిపై మీకు స్పష్టమైన అంచనా ఉండాలి. హెూం రినోవేషన్ కోసం వాడే మెటీరియల్స్, పనివాళ్ల ఖర్చులకు ఎంత డబ్బులు అవసరం అవుతాయనే దానిపైనా ముందస్తు ఎస్టిమేషన్‌ను రూపొందించుకోవాలి. స్థానిక సంస్థల అనుమతులు, అత్యవసర ఖర్చులు వంటి అన్ని ఖర్చులను కలుపుకొని లెక్కలు వేసుకోవాలి. ఇవన్నీ చూసుకున్న తర్వాతే హెూం రినోవేషన్ లోన్ కోసం బ్యాంకుకు వెళితే బెటర్. తొందరపాటులో లోన్ తీసుకొని తర్వాత కట్టలేకపోతే ఇబ్బందుల్లో పడతారు. ఈ లోన్‌కు సంబంధించిన వడ్డీ కాంపోనెంట్‌పై సెక్షన్ 24 కింద సంవత్సరానికి రూ.30 వేల వరకు పన్ను ప్రయోజనం లభిస్తుంది.

**పర్సనల్ లోన్**

ఇంటి రినోవేషన్ కోసం మనం బ్యాంకు నుంచి పర్సనల్ లోన్ తీసుకోవచ్చు. మంచి క్రెడిట్ స్కోరు ఉన్నవారికి ఈ లోన్‌ను పూచీకత్తు లేకుండానే ఇస్తారు. కొన్ని బ్యాంకులు రూ.25 లక్షల దాకా పర్సనల్ లోన్ ఇస్తాయి. హెూం రినోవేషన్ లోన్‌తో పోలిస్తే పర్సనల్ లోన్‌లో వడ్డీ రేటు ఎక్కువ. లోన్ రీపేమెంట్ కాల వ్యవధి ఐదేళ్లలోపు ఉంటుంది. ఎక్కువ విలువగల షేర్లు/మ్యూచువల్ ఫండ్లు కలిగి ఉన్నవారు వాటిపైనా లోన్ తీసుకోవచ్చు.

**టాప్–అప్ లోన్**

ఇప్పటికే హెూం లోన్ ఉన్నవారు ఇంటి రినోవేషన్‌ను చేయదలిస్తే టాప్–అప్ లోన్ కోసం అప్లై చేయొచ్చు. టాప్–అప్ లోన్‌లో భాగంగా మీ ప్రస్తుత హెూం లోన్ అమౌంటుకు మించి అదనపు నిధులను తీసుకోవచ్చు.ఈ ఫండ్స్‌ను హెూం రినోవేషన్ సహా వివిధ పనుల కోసం వాడుకోవచ్చు. లోన్ అగ్రిమెంటుపై సంతకం చేసే ముందు నిబంధనలను పూర్తిగా చదువుకోవాలి. వడ్డీ రేట్లు, రీపేమెంట్ షెడ్యూల్, ముందస్తు చెల్లింపు జరిమానాలు, ఏవైనా అదనపు ఛార్జీల సమాచారాన్ని తెలుసుకోవాలి.

**ఈ డాక్యుమెంట్స్ తప్పనిసరి**

హెూం రినోవేషన్ లోన్‌కు అప్లై చేయాలంటే కొన్ని డాక్యుమెంట్స్ తప్పనిసరి. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పత్రం, ఆదాయ రుజువు, ఆస్తి టైటిల్ డీడ్, గత ఆరు నెలల బ్యాంకు స్టేట్‌మెంట్, పునరుద్ధరణ పనికి సంబంధించిన ఇంజనీర్? అంచనాకు సంబంధించిన ప్రాథమిక డాక్యుమెంట్స్ సిద్ధం చేసుకోవాలి. ఇప్పటికే హెూం లోన్ తీసుకున్న వాళ్లకు ఈ డాక్యుమెంటేషన్ ప్రక్రియ చాలా ఈజీగా అయిపోతుంది. కొన్ని బ్యాంకులు పే స్లిప్ కూడా అడగవు. ఇంటి యజమాని ఇచ్చిన అంగీకార లేఖ సరిపోతుంది. స్వయం ఉపాధి పొందేవారు రుణాన్ని తిరిగి చెల్లించగలరని నిరూపించడానికి ఆదాయ రుజువులను చూపించాలి.

# వరుసగా ఐదో రోజు భారీ నష్టాలు సెన్సెక్స్? 984 పాయింట్స్ డౌన్?

23,600కు పడిపోయిన నిఫ్టీ భారీగా నష్టపోయిన ఆటో, బ్యాంకింగ్?, ఫైనాన్సింగ్ స్టాక్స్? దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో రోజు భారీ నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు రావడం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు భారీగా తరలివెళ్తుండడమే ఇందుకు కారణం. వీటికి తోడు అక్టోబర్?లో వినియోగ ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 6.21 శాతానికి పెరగడం కూడా మదుపరుల సెంటిమెంట్?ను దెబ్బతీసింది. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్? 984 పాయింట్లు నష్టపోయి 77,690 వద్ద స్థిరపడింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ నిఫ్టీ 324 పాయింట్లు కోల్పోయి 23,559 వద్ద ముగిసింది. లాభపడిన షేర్లు : టాటా మోటార్స్?, ఎన్?టీపీసీ, ఏసియన్ పెయింట్స్?, ఇన్ఫోసిస్? నష్టపోయిన షేర్లు : టాటా స్టీల్?, ఎం అండ్ ఎం, అదానీ పోర్ట్స్?, హెచ్?డీఎఫ్?సీ బ్యాంక్?, ఎస్?బీఐ, ఇండస్?ఇండ్? బ్యాంక్, కోటక్ బ్యాంక్?, యాక్సిస్ బ్యాంక్?, రిలయన్స్?, పవర్?గ్రిడ్?, టీసీఎస్

**విదేశీ పెట్టుబడులు**

స్టాక్ ఎక్స్ఛేంజ్ డేటా ప్రకారం, మంగళవారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఏకంగా రూ.3,024.31 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను అమ్మేశారు.

**గ్లోబల్ మార్కెట్స్?**

బుధవారం ఏసియన్ మార్కెట్లలో సియోల్?, టోక్యో, హాంకాంగ్ నష్టాలతో ముగియగా, షాంఘై లాభాలతో స్థిరపడింది. ప్రస్తుతం యూరోపియన్ మార్కెట్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. మంగళవారం యూఎస్ మార్కెట్లు నష్టాలతో ముగిసిన విషయం తెలిసిందే.

**రూపాయి విలువ**

అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ ఒక్క పైసా పెరిగింది. ప్రస్తుతం డాలర్?తో పోల్చితే రూపాయి మారకం విలువ రూ.84.38గా ఉంది.

**ముడిచమురు ధరలు**

అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు 0.93 శాతం మేర పెరిగాయి. ప్రస్తుతం బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 72.56 డాలర్లుగా ఉంది.



**పెట్రోల్, డీజిల్?? ధరలు**

తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలో పెట్రోల్?, డీజిల్? ధరలు స్థిరంగా ఉన్నాయి. హైదరాబాద్?లో లీటర్ పెట్రోల్? ధర రూ.107.39గా ఉంది. డీజిల్? ధర రూ.95.63గా ఉంది. విశాఖపట్నం?లో లీటర్ పెట్రోల్? ధర రూ.108.27గా ఉంది. డీజిల్? ధర రూ.96.16గా ఉంది. ఢిల్లీలో లీటర్? పెట్రోల్? ధర రూ.94.76గా ఉంటే, డీజిల్? ధర రూ.87.66గా ఉంది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559